గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 175, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, గురువారం - 01- ఆగష్టు - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## పీవీ సింధుకు రెండో విజయం.. ప్రీ క్వార్టర్స్‌కు హైదరాబాదీ షట్లర్...



ఢిల్లీ : పారిస్ ఒలింపిక్స్ లో తెలుగు తేజం పీవీ సింధు వరుసగా రెండో విజయం సాధించింది. బుధవారం (జులై 31) మహిళల సింగిల్స్ విభాగంలో జరిగిన ఈ మ్యాచ్ లో భారత బ్యాడ్మింటన్ స్టార్ ఎస్టోనియా క్రీడాకారిణి క్రిస్టిన్ కూబా ను ఓడించి తదుపరి రౌండ్ కు దూసుకెళ్లింది. ఆరంభం నుంచి చక్కటి నియంత్రణను ప్రదర్శించిన సింధు..

## ద్రవ్యవినిమయ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం



బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసనల మధ్య బిల్లుకు ఆమోదం

అనంతరం సభను రేపటికి వాయిదా వేసిన స్పీకర్

బిల్లును ప్రవేశపెట్టిన భట్టివిక్రమార్క... చర్చను ప్రారంభించిన కేటీఆర్

## వాటిపై జీఎస్టీని తొలగించండి : నిర్మలా సీతారామన్‌కు నితిన్ గడ్కరీ లేఖ

లైఫ్, హెల్త్ ఇన్సురెన్స్ ప్రీమియంలపై జీఎస్టీని తొలగించాలని సూచన

ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం అభ్యర్థన మేరకు ఈ లేఖ రాసినట్లు వెల్లడి

వీటిపై 18 శాతం జీఎస్టీని విధిస్తున్న కేంద్రం



ఢిల్లీ: లైఫ్ ఇన్సురెన్స్, హెల్త్ ఇన్సురెన్స్ ప్రీమియంలపై చెల్లించే జీఎస్టీని తొలగించాలని

## ఏపీ ఓపెన్ స్కూల్లో పది, ఇంటర్ 2024 ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం..




అమరావతి, జులై 31: పేదరికం వల్లనో.. వ్యక్తిగత కారణాల వల్లనో చదువు మధ్యలోనే ఆపేసిన వారికి సువర్ణావకాశం. 2024-25 విద్యా సంవత్సరానికి పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు సార్వత్రిక విద్యా పీఠం దరఖాస్తులు కోరుతోంది. జులై 31 నుంచి ఆగస్టు 27 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు విద్యా పీఠం డైరెక్టర్ నాగేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. రూ.200 అపరాధ రుసుముతో ఆగస్టు 28 నుంచి సెప్టెంబరు 4 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి కలిగిన మిగతా..2లో

# అసెంబ్లీలో రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య మాటల యుద్ధం!

కేటీఆర్ సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారన్న సీఎం

బతుకమ్మ చీరలు సూరత్ నుంచి తెప్పించారన్న ముఖ్యమంత్రి

మొదటి సంవత్సరం మాత్రమే పాక్షికంగా తెప్పించామని కేటీఆర్ సమాధానం

రేవంత్ రెడ్డి తనకు మంచి మిత్రుడేననీ... పదేళ్లుగా మాత్రం చెడిందన్న కేటీఆర్



హైదరాబాద్ : 10 నెలలు కూడా పూర్తి కాని తమ పాలనపై కేటీఆర్ వందల ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ద్రవ్య వినిమయ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టారు.

## నూతన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం

శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికిన ముఖ్యమంత్రి

స్వాగతం పలికిన సీఎస్, డీజీపీ, త్రివిధ దళాల అధికారులు

పంజాబ్ గవర్నర్‌గా కటారియా ప్రమాణ స్వీకారం



హైదరాబాద్ : తెలంగాణ నూతన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమానాశ్రయంలో స్వాగతం పలికారు. శంషాబాద్ విమానాశ్రయంలో పుష్పగుచ్ఛం ఇచ్చి ఆయనకు స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, త్రివిధ మిగతా..2లో

# హోదా ఉన్నా రాని కేసీఆర్.. హోదా కోసం రాని జగన్!



అమరావతి: ఏపీలో, తెలంగాణలో ఒకేసారి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. రెండుచోట్లా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నాయి. తెలంగాణతో పోలిస్తే ఏపీ పరిస్థితి కాస్త భిన్నం.

- తెలంగాణలో మాత్రం ఓటాన్ అకౌంట్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వమే తీసుకొచ్చింది
- తెలంగాణతో పోలిస్తే ఏపీ పరిస్థితి కాస్త భిన్నం
- లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈ పరిస్థితి తలెత్తింది
- వైసీపీకి విపక్ష హోదాకు తగిన సంఖ్యలో సీట్లు సాధించే అవకాశం లేకపోయింది
- గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తెలంగాణలో 39 స్థానాలు గెలుచుకుంది



## జగన్ కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

మంగళగిరిలో మంత్రి పార్థసారథి ప్రెస్ మీట్

విజన్ లేని వ్యక్తి వల్ల రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శలు

జగన్ అసెంబ్లీకి రాకుండా తప్పించుకుంటున్నారని వ్యాఖ్యలు

అమరావతి: జగన్ కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... వారు ప్రజలకు చేసిన మేలు ఏంటో చెప్పాలని... అసెంబ్లీకి రాకుండా అబద్ధపు పత్రిక, టీవీ పెట్టుకుని గోబెల్స్ ప్రచారం చేయిస్తే చ మిగతా..2లో

## సచివాలయంలో సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ



అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. అటవీశాఖ అధికారులతో సమావేశం ముగిసిన తర్వాత పవన్... చంద్రబాబును కలిశారు. ఇరువురు పలు శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. అంతకుముందు చంద్రబాబు... పరిశ్రమల శాఖపై సమీక్ష చేపట్టారు. ఈ సమీక్షలో మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పరిశ్రమల శాఖలో గత ఐదేళ్లుగా జరిగిన వ్యవహారాలపై చర్చించారు. 2014-19 మధ్య టీడీపీ హయాంలో రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామికవేత్తలు 2019 తర్వాత వెనక్కి వెళ్లారని అధికారులు వివరించారు. పరిశ్రమలకు కేటాయించిన భూములు దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ, కంపెనీలను తిరిగి రప్పించేందుకు ఆరోగ్యశ్రీపై

## ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధి హామీ కూలీలకు శుభవార్త



- కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అదనంగా 6.50 కోట్ల పనిదినాలు కేటాయించింది
- ఉపాధి హామీ పథకంలో పని చేసే 54 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది
- అటవీశాఖ ఉద్యోగులపై దాడి చేస్తే కఠిన చర్యలు తప్పవని పవన్ హెచ్చరించారు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మిగతా..2లో

# రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా.. మరోసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్..




చంద్రబాబు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పై ఆర్డినెన్స్ తీసుకొచ్చింది

సుమారు 1.30 లక్షల కోట్ల రూపాయల మేర ఓటాన్ అకౌంట్ బడ్జె

ప్రభుత్వం తాజా నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్ర లో ఆరునెలలు రెగ్యులర్ బడ్జెట్ లేని సంవత్సరం 2024

ఆర్థిక సంవత్సరం ప్రారంభం అంటే ఏప్రిల్ 1 నుంచి కొత్త బడ్జెట్ అమలులోకి వస్తుంది

రాష్ట్రంలో దేశంలో ఎన్నడూ లేని విధంగా గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను కొనసాగించాల్సిన పరిస్థితి

వివరాలు 2లో..

అమరావతి: చంద్రబాబు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పై ఆర్డినెన్స్ తీసుకొచ్చింది.. దీంతో రాష్ట్ర చరిత్రలో ఒకే ఏడాదిలో రెండు సార్లు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి కానుంది.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పష్టత వచ్చేందుకు సమయం పడుతుందని భావిస్తున్న ప్రభుత్వం.. మరికొంత కాలం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను కొనసాగించాలని నిర్ణయించింది.. ఈ మేరకు ఆన్లైన్ లో కేబినెట్ మంత్రుల నుంచి ఆమోదం లభించింది.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు ను గవర్నర్ ఆమోదం కోసం



## ప్రజలు మనవైపే ఉన్నారని లోక్ సభ ఎన్నికల ద్వారా తెలిసింది



త్వరలో నాలుగు రాష్ట్రాలకు ఎన్నికలు ఉన్నాయన్న సోనియా

కష్టపడి పని చేస్తే లోక్ సభ ఎన్నికల ఫలితాలే రావొచ్చునని వ్యాఖ్య

అతివిశ్వాసం వద్దని కాంగ్రెస్ శ్రేణులకు సూచన

ఢిల్లీ: లోక్ సభ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను చూశామని... ప్రజలు మనవైపే ఉన్నారని

# పీవీ సింధుకు రెండో విజయం..
# ప్రీ క్వార్టర్స్‌కు హైదరాబాదీ షట్లర్...

ఢిల్లీ : పారిస్ ఒలింపిక్స్ లో తెలుగు తేజం పీవీ సింధు వరుసగా రెండో విజయం సాధించింది. బుధవారం (జులై 31) మహిళల సింగిల్స్ విభాగంలో జరిగిన ఈ మ్యాచ్ లో భారత బ్యాడ్మింటన్ స్టార్ ఎస్టోనియా క్రీడాకారిణి క్రిస్టిన్ కూబా ను ఓడించి తదుపరి రౌండ్ కు దూసుకెళ్లింది. ఆరంభం నుంచి చక్కటి నియంత్రణను ప్రదర్శించిన సింధు.. తొలి సెట్ లోనే ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టడంలో సఫలమైంది. తదనుగుణంగానే 21-9 పాయింట్ల భారీ తేడాతో మొదటి సెట్‌ను గెల్చుకుందీ హైదరాబాదీ షట్లర్. అయితే రెండో సెట్ ప్రారంభంలో క్రిస్టీన్ కూబా వైపు నుంచి కాస్త ప్రతిఘటన ఎదురైంది. కానీ పీవీ సింధు అనుభవం ముందు అవేవీ పనిచేయలేదు. దీనికి తోడు మధ్యలో లయ కోల్పోయిన క్రిస్టీన్ కూబా వరుస తప్పిదాలు చేసింది. అదే సమయంలో సింధు దూకుడుగా ఆడింది. దీంతో 21-10 పాయింట్ల తేడాతో రెండో సెట్ తో పాటు మ్యాచ్ ను కూడా వశం చేసుకుంది మన తెలుగు తేజం. కాగా ఆద్యంతం దూకుడుగా ఆడిన సింధు కేవలం 34 నిమిషాల్లోనే ఈ మ్యాచ్‌ను ముగించడం విశేషం.ఈ విజయంతో పీవీ సింధు ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. పీవీ సింధు ఇలాగే ఆడితే ఒలింపిక్స్‌లో ఆమె నుంచి మరో పతకం ఆశించవచ్చు. గత రెండు ఒలింపిక్స్‌లో నూ బ్యాడ్మింటన్ విభాగంలో భారత కీర్తిని చాటిచెప్పందీ స్టార్ షట్లర్. 2016లో రియో ??ఒలింపిక్స్‌లో రజత పతకాన్ని గెలుచుకున్న సింధు టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. కాబట్టి ఈసారి కూడా పీవీ సింధు నుంచి బంగారు పతకం ఆశిస్తున్నారు క్రీడాభిమానులు. కాగా రౌండ్ 16లో సింధు విజయం సాధిస్తే నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుతుంది. మరో రెండు మ్యాచ్‌లు గెలిస్తే తప్పకుండా పతకం గెలిచే అవకాశాలున్నాయి. వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిస్తే నేరుగా ఫైనల్స్‌కు చేరుకుంటుంది.

# వాటిపై జీఎస్టీని తొలగించండి
# : నిర్మలా సీతారామన్‌కు నితిన్ గడ్కరీ లేఖ

మొదటి పేజి తరువాయి

జీఎస్టీని తొలగించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లేఖ రాశారు. నాగపూర్ డివిజనల్ ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం అభ్యర్థన మేరకు ఈ లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్లాన్స్‌పై జీఎస్టీని విధిస్తుండడంపై పలు వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జీఎస్టీని ఉపసంహరించుకోవాలని గడ్కరీ లేఖలో పేర్కొన్నారు. బడ్జెట్‌లో 18 శాతం జీఎస్టీని విధించిన విషయాన్ని గుర్తు చేశారు. లైఫ్ ఇన్సురెన్స్, హెల్త్ ఇన్సురెన్స్ అనేవి రక్షణ కల్పించడానికి, ప్రమాదాన్ని కవర్ చేయడానికి తీసుకునే పథకాలు అని, ఇలాంటి ప్రీమియంపై పన్ను విధింపు వద్దని గడ్కరీ కోరారు.

# ప్రజలు మనవైపే ఉన్నారని
# లోక్ సభ ఎన్నికల ద్వారా తెలిసింది

మొదటి పేజి తరువాయి

ప్రజలు మనవైపే ఉన్నారని తెలిసిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ అన్నారు. త్వరలో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె దిశానిర్దేశనం చేశారు. ప్రస్తుతం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో మనకు ప్రజలు మద్దతిచ్చారని గుర్తు చేశారు. అది అసెంబ్లీ ఎన్నికల్లోనూ కొనసాగేలా చూసుకోవాలన్నారు. త్వరలో నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయని, వాటికి మనం సమాయత్తం కావాలన్నారు. కష్టపడి పని చేస్తే లోక్ సభ ఎన్నికల ఫలితాలే రావొచ్చునని... కానీ అతివిశ్వాసం మాత్రం వద్దని హెచ్చరించారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ కోల్పోయిందని, అయినప్పటికీ మోదీ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకుండా ప్రజలను వర్గాలుగా విభజిస్తూ, శత్రుత్వాన్ని వ్యాప్తి చేస్తోందని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో రైతులు, యువతను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కీలకమైన రంగాల్లో పెండింగ్ పనులకు కేటాయింపుల్లో న్యాయం చేయలేదన్నారు. కావడియాత్రలో విధించిన నియమాలు ఆరెస్సెస్ భావజాలాన్ని వెల్లడిస్తోందని, సుప్రీంకోర్టు సరైన సమయంలో జోక్యం చేసుకుందన్నారు.

# ఏపీ ఓపెన్ స్కూల్లో పది, ఇంటర్
# 2024 ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం...

మొదటి పేజి తరువాయి

2024-25 విద్యా సంవత్సరానికి పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు సార్వత్రిక విద్యా పీఠం దరఖాస్తులు కోరుతోంది. జులై 31 నుంచి ఆగస్టు 27 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు విద్యా పీఠం డైరెక్టర్ నాగేశ్వరరావు ఓ ప్రటకనలో తెలిపారు. రూ.200 అపరాధ రుసుముతో ఆగస్టు 28 నుంచి సెప్టెంబరు 4 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు.

ఆగస్టు 1 నుంచి తెలంగాణ డీఈఈ సెట్ ధ్రువపత్రాల పరిశీలన

తెలంగాణ డీఈఈ సెట్ 2024లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 2024-25 విద్యా సంవత్సరానికి డీఈడీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు ధ్రువపత్రాల పరిశీలన తేదీలు విడుదలయ్యాయి. ఆగస్టు 1వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించనున్నట్లు కన్వీనర్ శ్రీనివాసాచారి ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

ఏపీ ఈఏపీసెట్ 2024 ఇంజినీరింగ్ తుది విడత కౌన్సెలింగ్ పూర్తి

ఏపీలో ఇంజినీరింగ్ చివరి విడత ప్రవేశాల కౌన్సెలింగ్ పూర్తైంది. చివరి విడతలో మొత్తం 17,575 సీట్లు భర్తీ అయ్యాయి. అంతేకాకుండా తుది విడత కౌన్సెలింగ్‌లో 26,162 మంది అభ్యర్థులు తమ కోర్సులు, కాలేజీలను (స్లైడింగ్) మార్చుకున్నారు. రెండు విడతల్లో కలిపి మొత్తం 86 శాతం సీట్లు భర్తీ అయినట్లు కన్వీనర్ గణేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు వర్సిటీలు, కాలేజీల్లో కలిపి కన్వీనర్ కోటా కింద 1,39,254 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో 1,20,303 సీట్లు భర్తీ అయ్యాయి. ఇక ప్రైవేట్ యూనివర్సిటీలో 7,950 సీట్లకు గాను 7,826 సీట్లు భర్తీ అయ్యాయి. ప్రైవేటు కాలేజీల్లో 1,24,323 సీట్లు ఉండగా.. వీటిల్లో 1,06,324 మంది సీట్లు పొందారు. ప్రభుత్వ యూనివర్సిటీల్లో 6,981 సీట్లు ఉండగా.. వాటిలో 6,153 భర్తీ అయ్యాయి. సీట్లు పొందిన అభ్యర్థులు ఆగస్టు 3లోగా సంబంధిత కాలేజీల్లో చేరాలని కన్వీనర్ గణేష్ కుమార్ తెలిపారు.

# ద్రవ్యవినిమయ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం



హైదరాబాద్: ద్రవ్య వినిమయ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన, నిరసనల మధ్య ఈ బిల్లుకు ఆమోదం లభించింది. అనంతరం స్పీకర్ శాసనసభను రేపటికి వాయిదా వేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క బిల్లును ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. కేటీఆర్ చర్చను ప్రారంభించారు.

సభలో ఏం జరిగిందో ప్రజలు చూశారు: సబితా ఇంద్రారెడ్డి

సభలో ఏం జరిగిందో అందరూ చూశారని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సభ వాయిదా పడిన అనంతరం ఆమె మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ... మీ వెనుక అక్కలు మమ్మల్ని ముంచారు... మిమ్మల్ని కూడా ముంచుతారని కేటీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ రెడ్డి అనడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి అలా ఎందుకు మాట్లాడారో అర్థం కావడం లేదన్నారు. కేటీఆర్ ప్రతి అంశాన్ని కూలంకషంగా వివరించే ప్రయత్నం చేశారని, దానిని పక్కదారి పట్టించేందుకు రేవంత్ రెడ్డి ఇలా మాట్లాడి ఉంటారన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రాకముందే తాము ఆ పార్టీ కోసం కష్టపడ్డామన్నారు. తనతో పాటు సునీతా రెడ్డి ఆ పార్టీ కోసం పని చేశామన్నారు. రేవంత్ రెడ్డికి మహిళలు అంటే గౌరవం లేదని విమర్శించారు. ఆయన వ్యాఖ్యలతో తనకు, సునీతారెడ్డికి మాత్రమే అవమానం జరిగినట్లు కాదన్నారు. మహిళలందరికీ ఇది అవమానమే అన్నారు. సీఎం స్థాయిలో ఉండి ఇలా మాట్లాడటం సరికాదన్నారు. తాను అసెంబ్లీకి వచ్చి 24 ఏళ్లవుతోందని... ఈ కాలంలో చంద్రబాబు, వైఎస్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్, రేవంత్ రెడ్డిలను చూశానన్నారు. కానీ తమను అనడం ద్వారా రేవంత్ రెడ్డి ఆ సీటుకు ఉన్న గౌరవాన్ని తగ్గించారన్నారు. అక్కలను నమ్ముకుంటే జూబ్లీ బస్టాండ్ అవుతుందనడం సరికాదన్నారు. అక్కలు అంటే అందరి క్షేమాన్ని కోరుకుంటారని వ్యాఖ్యానించారు. సభలో తమ సమాధానం వినకుండానే వారు పారిపోయారన్నారు. దేశంలో చాలామంది పార్టీ మారుతుంటారని... అదేం పెద్ద తప్పేమీ కాదన్నారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న రేవంత్ రెడ్డికి పార్టీ మారడం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. తాను బీఆర్ఎస్ బీఫాం మీద గెలిచానని... అలాంటి తనపై మాట్లాడే హక్కు ఎక్కడిదన్నారు. అసెంబ్లీలో కూడా ఆడబిడ్డలను అవమానించే సంస్కృతి రావడం దారుణమన్నారు.

# రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా..మరోసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్..

మొదటి పేజి తరువాయి

దీంతో రాష్ట్ర చరిత్రలో ఒకే ఏడాదిలో రెండు సార్లు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి కానుంది.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పష్టత వచ్చేందుకు సమయం పడుతుందని భావిస్తున్న ప్రభుత్వం.. మరికొంత కాలం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను కొనసాగించాలని నిర్ణయించింది.. ఈ మేరకు ఆన్లైన్ లో కేబినెట్ మంత్రుల నుంచి ఆమోదం లభించింది.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు ను గవర్నర్ ఆమోదం కోసం ప్రభుత్వం పంపనుంది.. గవర్నర్ ఆమోదం తర్వాత ఆర్డినెన్సు ను జారీ చేయనుంది. కాగా.. గత ప్రభుత్వం పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కు రేపటితో కాలపరిమితి ముగియనుంది.. నాలుగు నెలల కాలానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు కు ఆమోదం తీసుకున్న తర్వాత దానిని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టనుంది.. సుమారు 1.30 లక్షల కోట్ల రూపాయల మేర ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు ను రూపొందిచింది.. 40 విభాగాలకు చెందిన డిమాండ్ లు, గ్రాంట్ లకు ఆమోదం వచ్చేలా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సుకు మంత్రిమండలి ఆమోదించింది.. కాగా.. ప్రభుత్వం తాజా నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్ర లో ఆరునెలలు రెగ్యులర్ బడ్జెట్ లేని సంవత్సరం 2024 కానుంది.. కాగా.. ఈ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కాలపరిమితి ముగిసిన అనంతరం.. సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి పూర్తిస్థాయి బడ్జెట్ పై నిర్ణయం తీసుకోనున్నారు. ఈ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ లో అన్నా క్యాంటీన్ల ప్రారంభం, రోడ్ల మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన సహా కొన్ని అత్యవసర




విభాగాలకు బడ్జెట్ కేటాయింపులు జరపనుంది.. కేంద్ర ప్రభుత్వ పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ లకు కొంత మొత్తం కేటాయించనుంది.. దీంతోపాటు పోలవరం ప్రాజెక్టుకు కూడా నిధులు సమకూర్చనున్నట్లు తెలుస్తోంది..

**దేశ చరిత్రలో ఇదే తొలిసారి..!**

సాధారణంగా ప్రతీ ఏటా రాష్ట్ర అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పథకాల అమలుకు మార్చి నెలలోపు అసెంబ్లీ లో బడ్జెట్ సమావేశాలు పెట్టి ప్రతిపాదనలను ఆమోదిస్తారు. ఆర్థిక సంవత్సరం ప్రారంభం అంటే ఏప్రిల్ 1 నుంచి కొత్త బడ్జెట్ అమలులోకి వస్తుంది. బడ్జెట్ ప్రతిపాదనలకు అసెంబ్లీ ఆమోదం లేకుండా ఒక్క పైసా కూడా ఖర్చు చేయడానికి వీలు కాదు. అయితే ఎన్నికల ఏడాది లో మాత్రం ఆయా ప్రభుత్వాలు ఎన్నికలకు వెళ్ళాల్సి ఉంటుంది కాబట్టి కొత్తగా ఏర్పాటయ్యే ప్రభుత్వాలకు ఆర్థిక వెసులు బాటు ఇచ్చేందుకు రెగ్యులర్ బడ్జెట్ బదులు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను పెడతారు. దాని కాలపరిమితి గరిష్టంగా నాలుగు నెలలు. కానీ కొత్తగా ఏర్పాటయ్యే ప్రభుత్వాలు వెంటనే బడ్జెట్ సమావేశాలు పెట్టుకుని ఆమోదించుకుని కు ముందువెళ్తుంటాయి. కానీ రాష్ట్రంలో దేశంలో ఎన్నడూ లేని విధంగా గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడం, ఇంకా ఆదాయం, అప్పులపై కొత్త ప్రభుత్వానికి స్పష్టత రాకపోవడం తో మరో నాలుగు నెల సమయానికి ప్రభుత్వం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ నే కొనసాగించాలని నిర్ణయించింది. ఆన్లైన్ లో కేబినెట్ ఆమోదం తీసుకుని ప్రతిపాదనలను గవర్నర్ కు పంపింది. గవర్నర్ ఆమోదం తర్వాత ఆర్డినెన్సు ను జారీ చేయనుంది.

# అసెంబ్లీలో రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య మాటల యుద్ధం!

మొదటి పేజి తరువాయి

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ద్రవ్య వినిమయ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై కేటీఆర్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మధ్య మాటల యుద్ధం సాగింది. తనకు ఇచ్చిన సమయాన్ని సభను తప్పుదోవ పట్టించేందుకు కేటీఆర్ వినియోగించుకోవడానికి చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. సూచన అనే ముసుగులో మోసం అనే ప్రణాళికను ప్రజల మెదళ్లలో చొప్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మీ అనుభవాలు మీకున్నాయని... ప్రజల అనుభవాలు ప్రజలకు ఉన్నాయని... అందుకే ఆ ప్రజలే తమకు అధికారం కట్టబెట్టారన్నారు. ఎయిర్ పోర్టు వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగిస్తామని కేంద్రం చెబితే కేసీఆర్ ప్రభుత్వం తిరస్కరించిందని ఆరోపించారు.

**బతుకమ్మ చీరలపై రేవంత్ వర్సెస్ కేటీఆర్**

బతుకమ్మ చీరలను మీరు సిరిసిల్ల కార్మికులతో నేయించలేదని... వారికి పని ఇవ్వలేదని... సూరత్ నుంచి కొన్నారని నేను స్పష్టంగా ఆరోపిస్తున్నానని... దీనికి కేటీఆర్ సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సభలో అధికారి పేరు తీయకూడదని (అంతకుముందు కేటీఆర్ సభలో ఓ అధికారి పేరు తీయడాన్ని ఉద్దేశించి) పెద్దపెద్ద చదువులు చదువుకున్న వారికి తెలుసో లేదో తనకైతే తెలియదని... కాని ప్రభుత్వ పాఠశాలలో చదివిన తనకు తెలుసు అన్నారు. 610 జీవో ఉన్నా... ముల్కీ రూల్ ఉన్నా... తెలంగాణలోని ప్రతి ఉద్యోగానికి తనకు అర్హత ఉందని.. కానీ గుంటూరులో చదువుకున్న వారికి అర్హత ఉందో లేదో తెలియదని ఎద్దేవా చేశారు. తాను గుంటూరు కాలేజీలోనే చదువుకున్నానని.. కానీ 610 జీవో ప్రభుత్వ ఉద్యోగాలకు వర్తిస్తుంది తప్ప ప్రైవేటు రంగానికి కాదని కేటీఆర్ అన్నారు. తాను ప్రైవేటు రంగంలో ఉద్యోగం చేశానని... 610 జీవో వర్తించదని గుర్తించాలని సమాధానం చెప్పారు. ఇక బతుకమ్మ చీరలు సూరత్ నుంచి తెప్పించారని ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ మొదటి సంవత్సరం మాత్రమే అక్కడి నుంచి కొంతమేర తెప్పించామన్నారు. సిరిసిల్లలో అప్పటికి అప్పుడు కోటి చీరలు చేయలేం కాబట్టి పాక్షికంగా అక్కడి నుంచి మొదటి సంవత్సరం మాత్రమే తెప్పించామన్నారు. ఇక తాను అధికారి పేరును తీసుకున్నానని... బిజినెస్ రూల్స్ చదివానని... అధికారిని ప్రత్యేక



అటెండీగా పిలువవచ్చునన్నారు.

**రేవంత్ రెడ్డి నాకు మంచి మిత్రుడే: కేటీఆర్**

రేవంత్ రెడ్డి తనకు మంచి మిత్రుడేనని కేటీఆర్ అన్నారు. ఆయన పద్దెనిమిదేళ్లుగా తనకు తెలుసునన్నారు. గత పదేళ్ల నుంచి ఆయనకు, తమకు చెడిందన్నారు. పదేళ్ల క్రితం తాము అధికారంలోకి వచ్చినప్పుడు 1800 కోట్లు ఫీజు రీయింబర్సుమెంట్ బకాయిలను విడుదల చేశామన్నారు.

## నూతన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం

మొదటి పేజి తరువాయి

విమానాశ్రయంలో స్వాగతం పలికారు. శంషాబాద్ విమానాశ్రయంలో పుష్పగుచ్ఛం ఇచ్చి ఆయనకు స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, త్రివిధ దళాల అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ రావు, ఇతర ఉన్నతాధికారులు కొత్త గవర్నర్‌కు స్వాగతం పలికారు. జిష్ణుదేవ్ వర్మ కాసేపట్లో గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

పంజాబ్ గవర్నర్‌గా గులాబ్ చంద్ ప్రమాణ స్వీకారం

పంజాబ్ గవర్నర్‌గా గులాబ్ చంద్ కటారియా బుధవారం ప్రమాణం స్వీకారం చేశారు. చండీగఢ్ రాజ్‌భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కటారియా చేత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పంజాబ్ కొత్త గవర్నర్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. గవర్నర్ పదవి ద్వారా పంజాబ్ ప్రజలకు సేవ చేస్తానని కటారియా అన్నారు. తనను నియమించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 45 ఏళ్లపాటు ప్రజాజీవితంలో తాను ఉన్నానన్నారు. ధర్మబద్ధంగా సేవ చేస్తానన్నారు. సామాన్యుల సమస్యలను పరిష్కరించే దిశగా తాను అడుగులు వేస్తానన్నారు. ఎవరైనాసరే వచ్చి తనతో మాట్లాడవచ్చునన్నారు. అందరితో స్నేహపూర్వకంగా మసులుకుంటానన్నారు.

# జగన్ కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

మొదటి పేజి తరువాయి



వారు ప్రజలకు చేసిన మేలు ఏంటో చెప్పాలని... అసెంబ్లీకి రాకుండా అబద్ధపు పత్రిక, టీవీ పెట్టుకుని గోబెల్స్ ప్రచారం చేయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడారు. ప్రజల ఉపాధి పట్ల విజన్ లేని వ్యక్తి వలన రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. నేడు అటువంటి రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని, చంద్రబాబు మీద నమ్మకంతో ఇతర రాష్ట్రాల వారు పెట్టుబడులు పెట్టడానికి చూస్తున్నారని వెల్లడించారు. అసెంబ్లీకి రాకుండా తప్పించుకుంటున్న జగన్... ప్రభుత్వంపై అబద్ధపు బురదజల్లుతున్నారని, జగన్ కు దమ్ముంటే రాష్ట్రానికి ఏమి మేలు చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. తాము విడుదల చేస్తున్న శ్వేత పత్రాలు తప్పు అని అసెంబ్లీకి వచ్చి నిరూపించాలని స్పష్టం చేశారు. "వ్యక్తిగత గొడవలు, గంజాయికి అలవాటు పడిన వారు చేసిన మారణకాండపై ఢిల్లీకి వెళ్లి వైసీపీ ధర్నాచేయడం సిగ్గుచేటు. వైసీపీ నేతలు చెప్పేవి వాస్తవాలు అయితే అసెంబ్లీలో చర్చించాలి... దాన్ని వైసీపీ పాంప్లెంట్ పత్రికలో ప్రచురించుకోవాలి. ముఖ్యమంత్రి సవాల్ విసిరితే ఆ సవాల్ ను స్వీకరించలేని దౌర్భాగ్య స్థితిలో వైసీపీ నేతలు ఉన్నారు. పత్రిక, టీవీ ఉందని అబద్ధాలు ప్రచారం చేయడం కరెక్ట్ కాదు. ఆరోగ్య శ్రీలో కూడా రూ. 1500 కోట్లు ప్రభుత్వం ఎగ్గొట్టిందని మాట్లాడుతున్నారు. వైసీపీ దుర్మార్గాలు, దుష్ఫలితాల ప్రభావమే ... రాష్ట్రంలో నేడు ఈ పరిస్థితికి కారణం. వైసీపీ పాలనలో ఆసుపత్రులకు చెల్లించాల్సిన పేమెంట్ చెల్లించకపోవడంతో ఆరోగ్య శ్రీ సేవలు నిలిపేస్తూ ఎన్నో సార్లు ఆయా ఆసుపత్రులు ధర్నాకు దిగాయి. వైసీపీ నేతలు చేసిన ఆర్థిక అవకతవకల మూలంగా... ఆఖరికి భోజనాలు సప్లై చేసే వారికి కూడా బిల్లులు ఇవ్వలేని దుస్థితి ఉంది. జగన్ పాలనలో ఎన్నోసార్లు ఆరోగ్య శ్రీ సేవలను కొనసాగించలేమని ఆసుపత్రులు చెప్పాయి. దీంతో ఎంతో మంది పేదలకు ఆరోగ్యం అందలేదు. అబద్దాలు ప్రచారం చేయడం మాని అసెంబ్లీకి వచ్చి వైసీపీ నేతలు చేసిన మేలు ఏదైనా ఉంటే చెప్పుకోవాలి. రాష్ట్ర ఇమేజ్ ను డ్యామేజ్ చేయడానికి అబద్ధాలు ప్రచారం చేస్తే మూల్యం చెల్లించుకుంటారు" అని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

## సచివాలయంలో సీఎం చంద్రబాబుతో
# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ

మొదటి పేజి తరువాయి

2014-19 మధ్య టీడీపీ హయాంలో రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామికవేత్తలు 2019 తర్వాత వెనక్కి వెళ్లారని అధికారులు వివరించారు. పరిశ్రమలకు కేటాయించిన భూములు దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. దీనిపై సీఎం చంద్ర బాబు స్పందిస్తూ, కంపెనీలను తిరిగి రప్పించేందుకు గట్టిగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించేందుకు వారితో తానే మాట్లాడతానని చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో భూముల లభ్యత, పారిశ్రామిక అనుకూల ప్రాంతాలపైనా ఈ సమీక్షలో చర్చించారు.

ఆరోగ్యశ్రీపై తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తప్పవు: మంత్రి కొలుసు పార్థసారథి : ఆరోగ్యశ్రీపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారంటూ మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. అబద్ధాలు ప్రచారం చేసే పత్రికలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆరోగ్యశ్రీ పథకంపై తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. బిల్లులు చెల్లించకపోవడంతో గతంలో అనేక ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేశాయని మంత్రి పార్థసారథి వెల్లడించారు. పేదలకు వైద్యం అందకుండా చేసిన అసమర్థ పాలన జగన్ ది అని విమర్శించారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అన్నారు.

జలవనరుల శాఖపై మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష : రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. కృష్ణా డెల్టా, సాగర్ ఆయకట్టుకు తాగు, సాగునీరు విడుదలపై చర్చించారు. కృష్ణా బోర్డుకు తెలిపి నీరు విడుదల చేయాలని మంత్రి నిమ్మల అధికారులకు నిర్దేశించారు. తొలుత తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

నెల్లూరు టౌన్ ప్లానింగ్ విభాగంపై దృష్టి సారించిన మంత్రి నారాయణ : ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ నెల్లూరు టౌన్ ప్లానింగ్ విభాగంపై దృష్టి సారించారు. భవన నిర్మాణం, లేఅవుట్ల అనుమతుల జారీలో జాప్యం నివారించాలని అధికారులను ఆదేశించారు. నెల్లూరు కార్పొరేషన్ లోని పెండింగ్ దరఖాస్తులపై రేపు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. మంత్రి నారాయణ, ఉన్నతాధికారులు ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొననున్నారు. రేపు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధి హామీ కూలీలకు శుభవార్త

మొదటి పేజి తరువాయి

ఇదిలా ఉంటే ఇప్పటికే కేటాయించిన 15 కోట్ల పనిదినాలు జూన్ నెలాఖరుకే పూర్తయ్యాయి. అయితే అదనపు అవసరాలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో మరో 6.50 కోట్ల పనిదినాలకు ఆమోదం తెలిపినట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. దీంతో ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ రోజులు ఉపాధి లభించనుంది. పెరిగిన పని దినాల వల్ల ఉపాధి హామీ పథకంలో పని చేసే 54 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరనుంది. ఇదిలా ఉంటే మొదట మంజూరు చేసిన 15 కోట్ల పని దినాలు జూన్ నెలాఖరుకే పూర్తికాగా, అదనపు పని దినాల కోసం ప్రతిపాదనలు పంపగా, ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనను అంగీకరించారని పవన్ చెప్పుకొచ్చారు. అదే విధంగా ఇప్పటి వరకు ఉపాధి హామీ కూలీలకు చెల్లించాల్సి బకాయిలను సత్వరమే విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లు కేంద్ర ప్రభుత్వం సమ్మతించినట్లు పవన్ తెలిపారు. ఇందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి పవన్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా.. అటవీశాఖ ఉద్యోగులపై దాడి చేస్తే కఠిన చర్యలు తప్పవని వపన్ హెచ్చరించారు. పల్నాడు జిల్లా విజయపురి సౌత్‌రేంజ్ అటవీ పరిధిలో వన్యప్రాణులను అక్రమ రవాణా చేసే ముఠాను అదుపులోకి తీసుకునే క్రమంలో అటవీశాఖ ఉద్యోగులపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. ఈ విషయానికి సంబంధించి ఆ జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# హెూదా ఉన్నా రాని కేసీఆర్.. హెూదా కోసం రాని జగన్!

మొదటి పేజి తరువాయి

రెండుచోట్లా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నాయి. తెలంగాణతో పోలిస్తే ఏపీ పరిస్థితి కాస్త భిన్నం. అక్కడ చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడి నెలన్నరే అవుతోంది. అంతకుముందు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తెలంగాణలో మాత్రం ఓటాన్ అకౌంట్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వమే తీసుకొచ్చింది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈ పరిస్థితి తలెత్తింది. అయితే, రెండు అసెంబ్లీల్లోనూ ఓ కామన్ పాయింట్ ఉంది. అక్కడా ఇక్కడా 'విపక్షం' ఏపీ ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి 164 సీట్లు సాధించడంతో.. వైసీపీకి విపక్ష హెూదాకు తగిన సంఖ్యలో సీట్లు సాధించే అవకాశం లేకపోయింది. అలిఖిత సంప్రదాయం ప్రకారం లోక్ సభ, శాసనసభల్లో ప్రతిపక్ష హెూదా రావాలంటే ఆయా సభల్లోని మొత్తం సీట్ల సంఖ్యలో 10 శాతంపైగా సీట్లు సాధించాలి. ఈ లెక్కన ఏపీలో ప్రతిపక్ష హెూదాకు 18 సీట్లు రావాలి. జగన్ పార్టీకి 11 మాత్రమే దక్కాయి. వాస్తవానికి ఇన్ని శాతం సీట్లు ఉంటేనే ప్రతిపక్ష హెూదా కేటాయింపు అనేది లేకున్నా.. గతంలో నంచి వస్తున్న సంప్రదాయాన్ని దీనికి అన్వయిస్తూ వస్తున్నారు. వైసీపీ మాత్రం సాంకేతికంగా సభలో ప్రతిపక్షం తామే కాబట్టి తమకే ప్రతిపక్ష హెూదా కావాలంటోంది. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఇదే డిమాండ్ ను ప్రస్తావిస్తున్నారు. బడ్జెట్ సమావేశాల తొలి రోజునే.. రాష్ట్రంలో తమ పార్టీ వారిపై దాడులు జరుగుతున్నాయంటూ ఆయన ఢిల్లీలో ధర్నా చేశారు. విపక్ష హెూదా లేకుంటే సభలో తమ గళం వినిపించే అవకాశం రాదంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ వచ్చి వెళ్లారు..



తెలంగాణ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హెూదా దక్కినప్పటికీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం అసెంబ్లీ సమావేశాలకు రావడం లేదు. డిసెంబరు, ఫిబ్రవరిలో జరిగిన సమావేశాలకు గైర్హాజరైన ఆయన తాజాగా బడ్జెట్ సమావేశాలం తొలి రోజున తొలిసారిగా సభకు వచ్చారు. కాసేపు సభలో ఉండి వెళ్లిపోయారు. ఎన్నడూ లేనివిధంగా మీడియా పాయింట్ లో మాట్లాడారు. ఆ తర్వాత నుంచి సభ వైపే చూడలేదు. దీనిపై అధికార కాంగ్రెస్ నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నా కేసీఆర్ లెక్క చేయడం లేదు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తెలంగాణలో 39 స్థానాలు గెలుచుకుంది. తెలంగాణ అసెంబ్లీ సీట్ల సంఖ్య ప్రకారం చూస్తే ప్రతిపక్ష హెూదాకు 12 సీట్లు కావాలి. దీనికి రెట్టింపు సంఖ్యలో స్థానాల్లో విజయం సాధించినప్పటికీ, ప్రతిపక్ష నేత హెూదా పొందేందుకు అవకాశం ఉన్నప్పటికీ కేసీఆర్ మాత్రం అసెంబ్లీకి డుమ్మా కొడుతున్నారు. హెూదా ఉంటే.. విపక్ష నేత హెూదా క్యాబినెట్ మినిస్టర్ ర్యాంక్ తో సమానం. సభలో సీటు కేటాయింపులోనూ ప్రాధాన్యం ఉంటుంది. ప్రతిపక్ష నేత హెూదా లేకుంటే సాధారణ ఎమ్మెల్యేగా కూర్చోవాల్సి ఉంటుంది. కూటమి సర్కారులో ఈ పరిస్థితిని ఊహించిన జగన్ అసెంబ్లీకి వచ్చే అవకాశం కనిపించడం లేదు. దీనికితగ్గట్లే ఆయన కారణాలను చూపుతున్నారు. మరోవైపు తెలంగాణలో రేవంత్ సీఎం సీట్లో ఉండగా.. తనకు ఎలాంటి పరిస్థితి ఎదురవుతుందో ఊహించిన కేసీఆర్ అసెంబ్లీకి వచ్చేందుకు ఇష్టపడడం లేదని స్పష్టమవుతోంది. కాగా.. తెలంగాణలో బీఆర్ఎస్ ను చీల్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు సాగిస్తోంది. ఇప్పటికే 9 మంది ఎమ్మెల్యేలను చేర్చుకుంది. సాంకేతికంగా బీఆర్ఎస్ కు 38 మంది ఎమ్మెల్యేలు ఉన్నా వీరిలో 9 మందిని తీసివేయాలి. అంటే 29. మరో 10 మందిని చేర్చుకుంటే బీఆర్ఎస్ కు ప్రధాన ప్రతిపక్షం హెూదా పోతుంది. కేసీఆర్ కు ప్రధాన ప్రతిపక్ష నేత హెూదా కూడా ఉండదు. ఈ అంసెబ్లీ సమావేశాలకు ముందే ఇదంతా జరుగుతుందని భావించినా.. సాధ్యం కాలేదు. పైగా ఒక ఎమ్మెల్యే (గద్వాల) తిరిగి బీఆర్ఎస్ లోకి వెళ్లిపోయారు.

## చలో భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 9న సేవాలాల్ సేన
# జిల్లా సదస్సును జయప్రదం చేయండి

### సేవాలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ బాణావత్ హుస్సేన్ నాయక్



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** ఈరోజు టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన జిల్లా సదస్సు కరపత్రాలను కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ లక్కినేని సురేందర్ చేతులమీందగా ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ బానోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు జిల్లా స్థాయి సదస్సు జయప్రదం చేయాలని టేకులపల్లి మండలంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది,ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు జిల్లా కన్వీనర్ హరి నాయక్, కొకన్వీనర్ శివ, నాయక్ రైతు సేన కన్వీనర్ రాందాస్ నాయక్, కృష్ణ నాయక్, జరపల లచ్చు నాయక్, రాము నాయక్, వంశీ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షుడు భూక్య దేవ్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, మల్సూర్ నాయక్, బాలకృష్ణ నాయక్, సాయి నాయక్, విజయ్ నాయక్, ఇస్తారి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపాలిటీలో నీటి సరఫరాలో
# అంతరాయంలేకుండా చర్యలు చేపట్టండి

### బస్తీల్లోని మినీ వాటర్ పథకాలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని.
### మున్సిపల్ కమిషనర్ శేషాంజ స్వామి నీ ఆదేశించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 36వార్డుల్లో తాగునీటి సరఫరాలో అంతరాయంలేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరాలో విషయంలో అలసత్వం వహించొద్దని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజ స్వామి నీ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఫోన్లో ఆదేశించారు. తరచు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఫిర్యాదులు వస్తున్నాయని, తక్షణమే సరఫరా సమస్యను అధిగమించి ప్రజల నీటి కష్టాలకు తీర్చాలని, క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యను గుర్తించి తగిన మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని మినీ వాటర్ పథకాలను, కిన్నెరసాని నీటి పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చి ప్రజల తాగునీటి ఇబ్బందులు తొలగించాలని ఆదేశించారు.

# గంగూడెం లో వైద్య శిబిరం



ఏటూరునాగారం(కన్నాయిగూడెం)**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: వర్షాకాలం డెంగ్యూ, మలేరియా ,చీకున్ గున్యా,టైఫాయిడ్ లాంటి విష పూరిత జ్వరాల నుండి దూరంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తగా ఏజెన్సీ మండలంలోని గంగూడెం గ్రామంలో మెడికల్ ఆఫీసర్ అభినవ్ ఆదేశాల మేరకు డాక్టర్ ఉషారాణి ఆధ్వర్యంలో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ తో కలిసి గంగూడెం గ్రామంలో వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని జ్వర లక్షణాలు ఉన్న మొత్తం 47 మందికి మలేరియా టెస్టులు చెయ్యగా అందులో 17 మందికి రక్త నమూనాలతో గుర్తించగా మలేరియా నిర్ధారణ అయినది మిగితా వారికి ఎలాంటి సమస్యలు లేవు, జ్వర భాదితులకు అవసరం ఉన్న మందులు అందించి డాక్టర్ ఉషారాణి వైద్య పరీక్షలు చేశారు .అనంతరం మెరుగైన వైద్యం కోసం కన్నాయిగూడెం ప్రాథమిక వైద్యశాలకు తరించారు.అలాగే దోమల పెరుగుదలకు ముఖ్య కారణం అయిన కాళీ డ్రంబుల్లో, టైర్లలో ,కూలర్లో,జగ్గులు,కుందేలు పక్కకు పడేసిన పాత సామాండ్లల్లో నీరు నిల్వ ఉండడం వలన దోమల పెరుగుతాయని గ్రామంలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు.హెల్త్ అసిస్టెంట్ స్థానిక ఆశ వర్కర్లతో కలిసి ఇంటింటికి తిరిగి దోమల నివారణ మీద అవగాహన చేస్తూ దోమ తెరలు వాడాలని,వానాకాలం లో ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని కాచి చల్లార్చిన నీటినే తాగాలని,వేడి ఆహారాన్ని తీసుకోవాలని గ్రామస్తులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషారాణి, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్,ఆశ వర్కర్ ఉన్నారు.

# రక్తదానం కోసం హైదరాబాద్...



కోరుట్ల **(గౌతమ్ న్యూస్):** రక్తదాత అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో బుధవారం నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ కి మెయిన్ బి-నెగెటివ్ బ్లడ్ గ్రూప్ నీ కోరుట్ల పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు ఒక హృద్రోగ రోగి రాజమణి అయిన వారికి రక్తదానం చేసారు. ఆ ముగ్గురు యువకులు సయ్యద్ జునైద్, షేక్ యాసిర్, మహ్మద్ అఫ్రోజ్ లు వీరు రక్తదానం చేసేందుకు కోరుట్ల నుంచి హైదరాబాద్ కి బయలుదేరారు.పట్టణ ప్రజలు యువకులు రక్తదానం చేసిన వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అబ్దుల్ రహీం మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా.. రక్తదానం గొప్పది. సకాలంలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మనమిచ్చే రక్తం మరొకరి ప్రాణాలు కాపాడుతుంది. ప్రమాదాల్లో చనిపోతున్న వారు కొందరైతే, తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరి రక్తం అందక చనిపోయే వారు ఎక్కువ మందే ఉన్నారు. బాధితుల బాధలు, ఇబ్బందులు కళ్లారా చూసిన యువకులు, దాతలు పెద్దా ఎత్తున రక్తదానం చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు అని అన్నారు

## బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఐటిడిఎ పీవో





ఏటూరునాగారం **(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఎ ఏటూరునాగారం పీఎం ఆర్సీ భవనంలో ఉన్న గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను డి.వీరభద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు ఎమ్ రాజ్‌కుమార్, స్టాటిస్టికల్ ఆఫీసర్‌తోకలిసి సందర్శించారు. భవనం, లోపల కాంప్లెక్స్, ల్యాబ్‌లు, క్లాస్ రూమ్‌లు, డైనింగ్ హాల్ మరియు డార్మిటరీలను పరిశీలించి, కింది అంశాలపై సంబంధితులకు ఆదేశాలు జారీ చేశారు. పైకప్పు లీకేజీ, విద్యుదీకరణ, తాగునీటి సరఫరా ఏర్పాట్లలో కీలకమైన మరమ్మతు పనులను గుర్తించి అవసరమైన పనులను వెంటనే ప్రారంభించాలని గిరిజన సంక్షేమ ఇంజనీర్‌ను ఆదేశించారు. యూనిఫాంలు, టెక్స్ట్ - నోట్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్, ల్యాబ్ పరికరాలు ఏవైనా ఉంటే, స్టీల్ బెంచీలు మొదలైనవి డిగ్రీకళాశాలనుసందర్శించి ప్రిన్సిపాల్/వైస్ ప్రిన్సిపాల్ సమన్వయంతో గుర్తించాలని ఏటీడీవో ఏటూరునాగారంను ఆదేశించారు. మొత్తం పీఎంఆర్సీ కాంప్లెక్స్‌నుశుభ్రపరిచేందుకు హెచ్ ఎన్ టి సి మాలీస్ మరియు వర్కర్స్‌ని నిర్దేశించారు.

# రాబోయే రోజుల్లో బి.ఎస్.ఎన్.ఎల్ కు పూర్వవైభవం

### అతి తక్కువ ధరకే తారీఫ్ ప్లాన్స్ తో మెరుగైన సేవలు అందిస్తాం.
### బి.ఎస్.ఎన్.ఎల్ ఎంజీఎం జి.సుభాష్ వెల్లడి.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ సంచార నిగం లిమిటెడ్ ( బి.ఎస్.ఎన్.ఎల్) ను ఆదరించాలని ఏజీఎం జి. సుభాష్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం లో ఉద్యోగులు, సిబ్బంది ప్లే కార్డ్స్ చేత పట్టుకొని బైక్ ర్యాలీని నిర్వహించి వినియోగదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ కొత్తగూడెం డి.ఈ కార్యాలయం నుంచి సెంట్రల్ పార్క్ వరకు, తిరిగి విద్యానగర్ కాలనీ బైపాస్ రోడ్డు వరకు కొనసాగింది. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏజీఎం సుభాష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒక వెలుగు వెలిగి..మొదటిస్థానంలో ఉన్న బి.ఎస్.ఎన్.ఎల్ తిరిగి పూర్వవైభవం సంతరించుకుంటుదని ఆశాభావం వ్యక్తం చేశారు.టెలికాం రంగంలోనే రారాజుగా కొనసాగి.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్ రంగానికి ధీటుగా వినియోగదారులకు సేవలు అందిస్తూందన్నారు. ఇటీవల ప్రైవేట్ రంగంలోని వివిధ రకాల నెట్వర్క్ సంస్థలు తమ టారీఫ్ ప్లాన్స్ ను అమాంతం పెంచడంతో వినియోగదారుల చూపులు మరోసారి బి.ఎస్.ఎన్.ఎల్ వైపు వస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే అన్నీ కంపెనీల కష్టమర్ దేవుళ్లను అక్షరించేలా బి.ఎస్.ఎన్.ఎల్ ఆకర్షణీయమైన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం ప్రారంభించిందని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు.ప్రస్తుతం ఇతర కంపెనీలతో పోల్చుకుంటే బి.ఎస్.ఎన్.ఎల్ ట్రారీఫ్ ధర పర్వాలేదనేలా ఉన్నాయని వినియోగదారులు తెలుపుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.పూర్తిస్థాయిలో సిగ్నల్స్,ఇంటర్నెట్ స్పీడ్,సర్వీస్ లు అందుబాటులో ఉండడం వినియోగదారులకు కలిసివచ్చే అంశంగా ఉందని అభిప్రాయాలను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.గత నెలరోజుల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫ్రీ సిమ్ మేళా నిర్వహిస్తున్నామని దానికి అపూర్వ స్పందన లభిస్తుదన్నారు. వివిధ నెట్వర్క్ నుండి పోర్ట్ అవుట్ చేసుకొని బి.ఎస్.ఎన్.ఎల్ నెట్వర్క్ లోకి వస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో వినియోగ దారులకు 4జి సిమ్ కార్డును ఉచితంగా అందజేసి వారుకోరుకున్న టారీఫ్ రీఛార్జ్ కే చెల్లిపులు తీసుకుంటున్నామని తెలిపారు.బిఎస్ఎన్ఎల్ సంస్థకు పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా ప్రణాళిక బద్ధంగా, ఉన్నతాధికారుల సూచనలు మేరకు పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎఫ్.టి.టి.హెచ్, ల్యాండ్ ఫోన్ లను ప్రజలకు మరింత చేరువ చేసే పనిలో నిమగ్నమవుతున్నారని తెలిపారు.చౌక ధరలకే తమ మొబైల్ వినియోగ దారులకు 4జి సేవలను అందిస్తుందన్నారు. వినియోగ దారులు ఈ అద్భుత అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో ఎస్డిఓపి బానోత్ సక్రు, ఎస్డిఈ మదన్ గోపాల్, షకీల్, గోపి రాజేష్, అజయ్, జెటీఓలు లాలు నాయక్, అశోక్, రామరాజు, సందీప్, గణేష్, నరేష్, అంకిత్, రమేష్, నీరజ, సైదులు, ఆఫీస్ సూపరింటెండెంట్ శివరాంజీ, %జీజు% లు నూర్ మహమ్మద్, జైపాల్ రెడ్డి, మాన్ సింగ్, ఆశీర్వాదం, టెక్నీషియన్లు నిరంజన్, రాంకుమార్, నారాయణ, వెంకటేశ్వర్లు, సుజాత, సీత, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగులు రమేష్, శ్రీనివాస్, మజీద్, విక్టర్, డేనియల్, జాన్సన్, ఫ్రాంచైజీస్ మురళి, బాలు, పాషా, యాదగిరి,బాలాజీ,నాగరాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

### అతి తక్కువ ధరకే టారీఫ్ ప్లాన్స్ :

బి.ఎస్.ఎన్.ఎల్ లో కేవలం రూ. 108 లకే 28 రోజుల పాటు అన్ లిమిటెడ్ మొబైల్ కాల్స్, ప్రతిరోజూ 1జి.బి డేటా, 100 ఉచిత ఎస్.ఎమ్.ఎస్ వినియోగించుకోవచ్చు.అదేవిధంగా రూ. 249 లకే 45 రోజుల పాటు అన్ లిమిటెడ్ మొబైల్ కాల్స్, ప్రతిరోజూ 2జిబి డేటా, 100 ఎస్.ఎమ్.ఎస్ ఉచితంగా పొందవచ్చు.మరెన్నో ఆఫర్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.

# కొత్త పోలీస్ చట్టాలు వచ్చిన ప్రయోజనం సూన్యం!!

### ట్రాఫిక్ , మహిళా పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు డిమాండ్!!
### కనుమరుగైన మైత్రి సంఘాలు!!
### గ్రామ పోలీస్-వార్డు పోలీస్ విధుల్లో నిర్లక్ష్యం!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** శాంతి భద్రతలను సంరక్షిస్తూ ప్రజల జీవితాలను ఆస్తులను రక్షణ కల్పిస్తూ నేరాలు ఘోరాలు జరగకుండా కాపాడేందుకు ఏర్పడిన పోలీసు వ్యవస్థ తెలంగాణలో శాంతి భద్రతల విషయంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పోలీసులలో



సిబ్బంది కొరత వల్ల అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చలేక పోతున్నాయని ప్రజలు అంటున్నారు, 2014 సంవత్సరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి తెలంగాణ పోలీస్ వ్యవస్థలో సమూలమైన మార్పులు గత టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చినప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదని విమర్శలు వస్తున్నాయి, గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పోలీసులు ఎక్కడ కూడా అవినీతి అక్రమాలకు పాల్పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ కు రెండు నుంచి మూడు వాహనాలను సమకూరుస్తూ సంబంధిత పోలీస్ స్టేషన్ లో ప్రతి రూపాయి కూడా ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రజలను ఎవరు కూడా మామూళ్లు వసూలు చేస్తే సహించేదేలేని గత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది, అంతా బాగున్నప్పటికీ ఇప్పటికీ కూడా తెలంగాణ పోలీస్ పట్ల ప్రజల్లో విశ్వాసం విధేయత ఉన్నప్పటికీ పోలీసులు కూడా ప్రజల పట్ల అసభ్యంగా ప్రవర్తించకుండా ఎక్కడో ఒకచోట ఈ మధ్యకాలంలో పోలీసులు అవినీతి తిమింగలాలు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్న పోలీసులను సస్పెండ్ చేయడం చట్టప్రకారంగా చర్యలు తీసుకోవడంలో పోలీసు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ప్రతి పోలీస్ స్టేషన్లో 24 గంటలు సీసీ కెమెరాలు పనిచేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటికీ కూడా తెలంగాణ రాష్ట్రంలో అనేక పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడం మూలంగా పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల దగ్గర భయపెట్టించి నిర్దాక్షణంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి, ప్రజల ఆస్తులను పౌరుల హక్కులను, రక్షించేందుకు పోలీసు వ్యవస్థ ఎంతో కృషి చేస్తుంది, కేవలం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఆత్మరక్షణ కోసం పోలీసులు ఈ మధ్యకాలంలో తుపాకులు సామాగ్రిని ఉపయోగిస్తున్నారు, గతంలో మావోయిస్టులు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో 24 గంటలు ఆత్మ రక్షణ కోసం ప్రజల రక్షణనే తమ ధ్యేయంగా పోలీసులు ప్రాణాలను బలి కొని ప్రజల ఆస్తులను ప్రజల జీవితాలను కాపాడిన సందర్భాలు కూడా ఉన్నాయి, అయినప్పటికీ 24 గంటలు ఏ క్షణంలో ఫోన్ కాల్ వచ్చినా కూడా పోలీసులు స్పందించి వెంటనే సంబంధిత నేరస్థులను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు, అంతా బాగున్నప్పటికీ ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 33 జిల్లాల్లో కొన్నిచోట్ల మహిళా పోలీస్ స్టేషన్లు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లు,



ఉన్నప్పటికీ మిగతా జిల్లాల్లో ఇప్పటికే కూడా మహిళా పోలీస్ స్టేషన్ లు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లు, లేకపోవడం మూలంగా ప్రజలు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ఈ మధ్యకాలంలో కొత్త రాజ్యాంగ చట్టాలు వచ్చాయి కానీ ప్రధానంగా ప్రజలకు కనీస అవసరాలు అయినా



నిత్యం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోలీసుల విశ్వాసం విధేయత మరింత పెరగాలని ప్రజలు కోరుతున్నారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2003 సంవత్సరంలో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన మైత్రి సంఘాలు పూర్తిగా కనుమరుగైపోయాయని వాటి వల్ల ప్రతి గ్రామంలో ఏదో ఒక రోజు సంబంధిత పోలీస్ హౌస్ ఆఫీసర్ తో సహా సిబ్బంది గ్రామాలను సందర్శించి రచ్చ కట్టల దగ్గర, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ప్రజల ముందు రాజకీయ నాయకుల ముందు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ గ్రామ సమస్యలను గ్రామంలో నెలకొన్న శాంతి భద్రతల విషయంలో క్షుణ్ణంగా పరిశీలించే అప్పటి మైత్రి సంఘాలను పునర్ ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు, అంతేకాక గ్రామానికి ఒక వార్డు పోలీస్, మున్సిపాలిటీల్లో వాడు పోలీసులను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేస్తున్నప్పటికీ సంబంధిత పోలీసులు మొక్కుబడిగా గ్రామాలలో, వార్డులలో పర్యటించి ముఖ్యమైన నాయకులను



కలవడం వాళ్లకు చెప్పిందే విధంగా వెళ్లిపోవడం వంటి సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని విమర్శలు వస్తున్నాయి, ప్రధానంగా గ్రామ పోలీస్ ఆఫీసర్, వాడు పోలీస్ ఆఫీసర్ నిధులను సక్రమంగా నిర్వర్తించాలని ఎవరికీ తొత్తుగా ప్రవర్తించకుండా ఉన్నది ఉన్నట్లు పోలీస్ అధికారులకు తెలియజేయాలని ప్రజలు కోరుతున్నారు, దీనితోపాటు ఈ మధ్యకాలంలో విచ్చలవిడిగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కొనసాగుతున్నప్పటికీ మొక్కుబడిగా కేసులు నమోదు చేయడం మిగతా వారిని వదిలిపెట్టడం వంటి సంఘటన కూడా జరుగుతున్నాయని, ప్రజలు విమర్శిస్తున్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు, మాదకద్రవ్యాలు గుట్కా పాన్ మసాలా, గంజాయి ,డ్రగ్స్ విచ్చలవిడిగా కొనసాగుతున్న కూడా మొక్కుబడిగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల నియంత్రణ కార్యక్రమం పేరుతో మొక్కుబడిగా ర్యాలీలు ధర్నాలు సభలు సమావేశాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు



కూడా ఉన్నాయి, మాదక ద్రవ్యాలతో పాటు విచ్చలవిడిగా గ్రామాలలో బెల్ట్ షాపులు, పట్టణ మున్సిపాలిటీలో బెల్ట్ షాపులు, సంబంధిత అధికారులకు తెలిసినా కూడా విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి, వీటితోపాటు పట్టణ ప్రాంతాలలో పార్కింగ్ స్థలం లేకుండా అనుమతి లేకుండా విచ్చలవిడిగా షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, సూపర్



మార్కెట్లు, పాఠశాలలు, మెడికల్ షాపులు, వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్, షాపులు అడ్డదిడ్డిగా అధికారులకు ,రాజకీయ నాయకులకు మామూలు ముట్టజెప్పి ఇష్టారాజ్యంగా నెలకొల్పిన యజమానుల పైన ఎందుకు చర్య తీసుకోలేదని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, ఇప్పటికైనా సంబంధిత పోలీస్ శాఖ అధికారులు, వెంటనే శాంతి భద్రతతో పాటు, వనపర్తి, నాగర్ కర్నూల్, గద్వాల, మహబూబ్నగర్, నారాయణపేట, జిల్లాలతోపాటు తెలంగాణలోని మిగతా జిల్లాల్లో కూడా ట్రాఫిక్ సమస్యతో పాటు, మాదకద్రవలను, బెల్ట్ షాపులను, అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, వెంటనే పోలీస్ శాఖ స్పందించి గతంలో ఉన్న మైత్రి సంఘాలను పునర్ ప్రారంభించాలని వాటి వల్ల గ్రామాలలో ప్రజలతో నేరుగా రచ్చబండల దగ్గర సమావేశాలు ఏర్పాటు చేయడం వల్ల అసలు విషయాలు బయటకు వస్తాయని ప్రజలు అంటున్నారు, వీటితోపాటు ప్రజలకు శాంతి భద్రతలు కాపాడే పోలీసులు మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే మహిళా పోలీస్ స్టేషన్, తో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

## ఎన్టీఆర్ జిల్లా నందిగామ చందర్లపాడు రోడ్ లోగల ఫ్లేవర్స్ మల్టీ క్యూసైన్ రెస్టారెంట్ వద్ద
# యూనివర్సల్ యోగా సెంటర్ ను ప్రారంభించిన ఎస్సై పండు దొర

నందిగామ **(గౌతమ్ న్యూస్):** ప్రశాంతమైన మనసుకు



యోగాఎంతో ఉపయోగపడుతుంది ... యోగా గురువు గాడిపర్తి సీతారామారావు ఎన్టీఆర్ జిల్లా నందిగామ చందర్లపాడు రోడ్ లోగల ఫ్లేవర్స్ మల్టీ క్యూసైన్ రెస్టారెంట్ వద్ద యోగ గురువు గాడిపర్తి సీతారామారావు వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనివర్సల్ యోగా సెంటర్ ను ఎస్సై. పండు దొర బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా గురువు గాడి పర్తి



సీతారామారావు వారు మాట్లాడుతూ యోగా చేయటం వలన మానసికంగా ,శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు యస్సై.పండు దొర మాట్లాడుతూ ఈ హైటెక్ యుగంలో ప్రతిరోజూ ఉదయం ఒక గంట సేపు యోగా చేయడం వలన ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు సంప్రదించ వలసిన సెల్ నెంబర్ : 9603022042 యోగా క్లాసులు ప్రతి రోజు మొదటి బ్యాచ్ ఉదయం 6.00 గంటల నుండి 7.00 గంటల వరకు రెండవ బ్యాచ్ 7.00 గంటల నుండి 8.00 గంటల వరకు మరియు సాయంత్రం 6:00 నుండి 7:00 వరకు యోగా క్లాసులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రూపు, పర్సనల్ ,ఆన్లైన్ క్లాసులకు సంప్రదించవలసిన సెల్ నెంబరు బీ 9603022042 ఈ కార్యక్రమంలో యోగ సాధకులు, స్నేహితులు, జర్నలిస్టులు పాల్గొన్నారు



## జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ (డీసీఈబీ) కార్యదర్శిగా
# వాంకుడొత్ బాలాజీ నాయక్ నియామకం

### పబ్బరాజు రామారావు జిల్లా విద్యాశాఖ అధికారి



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ కోసం మూడు సంవత్సరాల కాలానికి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు అధ్యక్షతన జిల్లాలో ఉన్న ముగ్గురు మండల విద్యాశాఖ అధికారులు రాము, ఫుల్ చంద్, శ్రీదేవి, ఏసీజీ శ్రీరాములు, ప్రధానోపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్,



ప్రధానోపాధ్యాయులు బాణోత్ శంకర్ నాయక్, కార్యాలయ సూపర్ డెంట్ ఉమామహేశ్వర్ లు సమావేశం అయి ఈ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ మూడు సంవత్సరాల పాటు తమ విధులను నిర్వహిస్తోంది. ఈ కమిటీకి సెక్రటరీ గా నేరడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాంకుడొత్ బాలాజీ నాయక్, అసిస్టెంట్ సెక్రటరీ గా సమ్మెట సతీష్ ని ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా ఈ కమిటీ లో ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లు సభ్యులు గా ఉంటారు. ఈ కమిటీ జిల్లాలో పరీక్షల నిర్వహణ మరియు పదవ తరగతి వారికి ప్రత్యేక స్టడీ మెటీరియల్స్ అన్ని ఈ కమిటీ ద్వారా నిర్వహిస్తారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు కి, ప్రధానోపాధ్యాయుల సంఘ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్ లకు ధన్యవాదాలు తెలియజేసారు.

## రైతు రుణ మాఫీ సహాయ కేంద్రంలో స్వీకరించిన
# ఫిర్యాదుల త్వరితంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



ఏటూరునాగారం(ములుగు)**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: రైతు రుణ మాఫీ సహాయ కేంద్రంలో స్వీకరించి దరఖాస్తులను త్వరితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.ఆదేశించారు. బుధవారం ములుగు వ్యవసాయశాఖ కార్యాలయం లోని రైతు రుణ మాఫీ సహాయ కేంద్రంను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. రుణమాఫీలో పేర్లు లేని రైతుల యొక్క సందేహాలను నివృత్తి చేశారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు క్రాప్ లోన్ తీసుకున్న రైతులకు లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి, రెన్యువల్స్ మాఫీ కావడం జరుగుతుందని ఆయన తెలిపారు. రుణమాఫీలో పేరు ఉన్న ప్రతి రైతు బ్యాంకు వెళ్లి రెన్యువల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, ఏ డి శ్రీపాల్, ఎంఏఓ సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో
## ఘనంగా పూణెం లింగన్న వర్ధంతి వేడుకలు






బయ్యారం **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం వెంకట్రాంపురం కామ్రేడ్ దొరన్న స్మారక భవన్లో ప్రతిఘటనొద్యమ దళపతి, న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటి నాయకులు, ఆదివాసి ముద్దుబిడ, అమరుడు, కా!!లింగన్న వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు . ఈ కార్యక్రమం లో న్యూడెమోక్రసీ నాయకులు రామచంద్రుల మురళి అద్యక్షతన, సంతాప సభ కార్యక్రమం జరిగింది, ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కా!!లింగన్న దోపిడీ, పీడన, అణిచివేత లేని, అంతరాలు లేని అందరు సమానం గా బతికే నవ సమాజం కోసం పోరాటం చేసి చేశాడు, ముఖ్యంగా ఆదివాసి గిరిజనులను ఐక్యంచేసి పోడుభూముల రక్షణ కై అలుపెరుగని పోరాటం చెసాడు, పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని. సింగరేణి ఓపెనుకాస్టులను నిలుపుదలకై ఉద్యమించాడు కామ్రేడ్ లింగన్న సజీవంగా బతికి ఉంటే తమ ఆటలు సాగవనీ , ఎట్లాగైనా కామ్రేడ్ లింగన్న ను అంతమొందించాలని కుట్రలు ఫన్నీ నిరాయిదుడైన కామ్రేడ్!! పూనేం లింగన్న ను, సజీవంగా పట్టుకొని చిత్రహింసలు ఎన్నొ పెట్టి దొంగ ఎదురు కాల్పులు పేరున హత్య చేశారు, కామ్రేడ్ లింగన్న తను నమ్ముకున్న పేద ప్రజలకొరకు తన ప్రాణాలను త్రుణప్రాయంగ అర్పించాడు జల్, జమిన్, జంగిల్ హమారా అని, అడవి పైన ఆదివాసీ హక్కుల కోసం ఉద్యమం చేసినా గొప్ప యోధుడు అని, అతని ఆశయాల, సాధన కోసం పోరాడాలని పిలుపు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో బొల్లం సోమక్క నందగిరి సత్యం వల్లాల బిక్షం కొండా సాయమ్మ అజ్మీర రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆశ వర్కర్ల సమస్యలపై ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడడం విడ్డురం..



మెట్ పల్లి**(గౌతమ్ న్యూస్):** పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ రయిస్ విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ ఆశ వర్కర్ల సమస్యలపై మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందించిన ఆశ వర్కర్లకు ఆ సమయంలో అప్పటి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు గాని..ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ గాని వారికి ఎలాంటి సహాయం చేయలేదని విమర్శించారు. బీ ఆర్ ఎస్ హయాంలో ఆశా వర్కర్లకు కనీసం ఆదివారం కూడా సెలవు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించింది నిజం కాదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే దివంగత కొమిరెడ్డి రాములు గారు తీసుకున్న చొరవతో వారికి ఆదివారం సెలవు ఇస్తున్నారని..దీనిని వర్కర్లు చెప్పిన విషయం గమనించాలన్నారు. వర్కర్ల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని..దీనిపై బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడడం మానుకోవాలని సూచించారు మరియు గత పది సంవత్సరాల టీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు దానికి నిదర్శనమే ఇటీవల జరిగిన పెద్దపూర్ గురుకుల పాఠశాల సంఘటన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదిహేను లక్షలు మంజూరు చేయించి అక్కడ స్కూల్ యొక్క మరమ్మత్తులు యుద్ధ ప్రాతపదికన పనులు చేపడుతున్నరని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాజా అజీమ్, బత్తుల ప్రసాద్, పొన్నాల ఎల్లేష్, పుప్పాల నగేష్, అలీం, ఆదిల్ మరియు సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం గెలిచింది అన్యాయం, అవినీతి ఓడిపోయింది

### అధికారులు ఇకనైనా కోర్టులను గౌరవించండి

### భూక్య శ్రీనుకు సంబంధించిన భూములను సర్వే చేయాలి

### బోడ రమేష్ నాయక్

### లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** బుధవారం హైకోర్టు తెలంగాణ కోర్టు ఆవరణలో ఒక అగ్ర కులానికి చెందిన వ్యక్తిపై ఒక గిరిజన లంబాడి కులానికి చెందిన వ్యక్తి హైకోర్టులో రెండుసార్లు కేసు గెలిచిన సందర్భంగా ఎల్.హెచ్.పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ ఒక గిరిజన లంబాడి కుటుంబానికి చెందిన భూక్య శ్రీను మరియు తన కుటుంబ సభ్యులు తనకు వారసత్వంగా సంక్రమించిన భూమి కోసం దాదాపు 15 సంవత్సరాలుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని నమ్ముకుని చట్టపరంగా న్యాయం పొందాలని ఆశతోటి ఎన్నో వడిదడుగులను, ఎన్నో అవమానాలను, ఎన్నో దాడులను ఎదుర్కొని ఈ న్యాయపోరాటంలో ఈ 15 సంవత్సరాల కాలంలో ఆర్థిక పరిస్థితి బాగాలేక, కడు బీదరికంలో ఉండి తన కుటుంబ సభ్యులను ఎంతోమందిని పోగొట్టుకొని, న్యాయం గెలవాలంటే కోర్టును నమ్ముకోవాలని ఉద్దేశంతో, మొండి పట్టుదల తోటి ఎదురుచూసి బుధవారం హైకోర్టులో కేసును గెలుపొందారు. మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం శనిగపురం రెవిన్యూ పరిధిలో వీరారం తండాకు చెందిన భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన భూమి సర్వే నంబర్ 275, 278, 279 లలో సర్వే నెంబర్ 275 లో 15 ఎకరాల 31 గుంటలు, సర్వేనెంబర్ 278 లో 27 ఎకరాల 10 గుంటలు, సర్వేనెంబర్ 279 లో 6 ఎకరాల 34 గుంటలు, ఈ భూమి తన తాతలకు 1973- 74 సంవత్సరంలో 38/ఈ టెనెన్స్ యాక్ట్ ద్వారా సంక్రమించిన భూమిని కొన్ని సంవత్సరాలు వ్యవసాయం చేసిన అనంతరం తమ అవసరాల కోసం డాక్టర్ జన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, జనపరెడ్డి మంజుల, సింగం మనోహర్, వద్ది వీరన్న, కుంచారపు వెంకటేశ్వర్లు, రామడుగు బ్రహ్మయ్య, వేల్పుల మనోరమ లతోపాటు మరి కొంతమందికి కొంత భూభాగం మాత్రం అమ్మితే గిరిజన లంబాడి కులానికి చెందిన, నిరక్షరాస్యులైన వారి అమాయకత్వాని అదునుగా చూసుకుని వారికి తెలవకుండానే వారికి ఉండబడిన భూములను మొత్తం అక్రమంగా ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలను నిర్మించుకుంటున్నారు. ఈ విషయంపై భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులు చట్టాన్ని నమ్ముకొని దాదాపుగా 15 సంవత్సరాలుగా జిల్లా కోర్టు యందు మరియు హైకోర్టు యందు గెలిచిన కూడా అవినీతికి, అక్రమాలకు, లంచాలకు ఆశపడే అధికారులు చట్టాన్ని కూడా గౌరవించకుండా చిల్లర డబ్బులకు కక్కుర్తి పడి భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులకు అన్యాయానికి గురి చేశారు. గత సంవత్సరం 2023వ సంవత్సరంలో ఒక గిరిజన లంబాడి కుటుంబానికి చెందిన వ్యక్తి హైకోర్టును ఆశ్రయించి తన భూములు సర్వే చేసి మా భూములు మాకు ఇప్పించాలని హైకోర్టు నుండి సర్వే ఆర్డర్ కాపీ తీసుకు వచ్చిన కూడా అవినీతి అధికారులు సహకరించలేకపోయారు. అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి పై ఒక గిరిజన లంబాడ వ్యక్తి హైకోర్టు ద్వారా సర్వే చేయడానికి ఆర్డర్ కాపీ తీసుకు వస్తే దానిని అగ్రవర్ణానికి చెందిన ప్రమోద్ రెడ్డి మరియు అతని అనుచరులు సర్వే చేయనీయకుండా స్టే కాపీ తీసుకోవడం జరిగింది. ఇది చాలా బాధాకరం అయినా కూడా కుంగి పోకుండా న్యాయాన్ని, చట్టాన్ని నమ్ముకుని ఈరోజు తనపై సర్వే చేయకుండా స్టే తీసుకొచ్చిన అదే హైకోర్టులో ప్రమోద్ రెడ్డి పై విజయం సాధించాడు. ఇకనైనా అధికారులు చట్టాన్ని గౌరవించి, న్యాయం వైపు నడవాలని కోరుతూ శ్రీనుకు సంక్రమించిన భూమి సర్వే నెంబర్ 275, 278, 279 లలో హైకోర్టును గౌర విస్తూ సర్వే చేసి, హద్దులు సూచించి గిరిజన లంబాడి కులానికి చెందిన భూక్య శ్రీనుకు మరియు వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య శ్రీను నాయక్, భూక్య రవీందర్ నాయక్, వీరు నాయక్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లెక్కల లో తేడాలు!!

### తగ్గిన రైతుల సంఖ్య!!

### రుణమాఫీపై అనుమానాలు తొలగించాలి!!

# రుణమాఫీలో గందరగోళం!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని రెండు లక్షల రైతు రుణమాఫీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వేగంగా మాఫీ చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ ప్రభుత్వం చెప్పిన లెక్కలకు పొంతన లేకుండా పోతుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు, ముందుగా ప్రకటించిన ప్రకారం ప్రభుత్వం ఈ రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకు 31 వేల కోట్ల



రూపాయలు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీని చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ ప్రభుత్వం గత నెల జూలై 31 నాటికి 1,50,000 వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఆగ మేఘాల మీద మాఫీ చేస్తున్నట్లు రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేసినప్పటికీ ఈ మాఫీ ప్రక్రియలో అనుమానాలు




వ్యక్తమవుతున్నాయని రైతులంటున్నారు, రాష్ట్రంలో లక్ష వరకు బ్యాంకులలో పంట రుణాలు పొందిన 11 లక్షల 42 వేల మందికి 6, 098 కోట్ల రూపాయలను జూలై 18న ఆర్భాటంగా మాఫీ చేసింది, రెండో దశలో లక్ష యాభై వేల రూపాయల రుణం పొందిన మొత్తం రైతులు 7 లక్షల మందికి గాను 6,500 కోట్లను మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం లెక్కల ప్రకారం ప్రకటించింది, మూడో దశ రెండు లక్షల రూపాయలు రుణం పొందిన రైతుల జాబితా మాత్రం ఇప్పటికి ప్రభుత్వం బయట పెట్టలేదు, ఇప్పటివరకు ప్రభుత్వం కేవలం 18 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసింది, ఇందుకోసం మొత్తం 18 లక్షల 22 వేల రూపాయలను ఖర్చు చేసింది, కానీ ఇంకా రెండు లక్షల రూపాయల పంట రుణం పొందిన రైతుల సంఖ్య కావాల్సిన నిధుల విషయాలను ప్రభుత్వం బయట పెట్టలేదు, ఇప్పటివరకు మాఫీ చేసిన 1,50,000 పంట రుణంలో కూడా అర్హులకు మాఫీ కాలేదని ఇంకా చాలామంది రైతులు మాఫీకి నోచుకోలేదని తెలుస్తుంది, ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారం ఇప్పటివరకు కేవలం 18 లక్షల మందికి మాత్రమే ఇంకా మిగిలిన 23.58 లక్షల మంది రైతులు ఉన్నట్లు స్పష్టంగా అర్థం అవుతుంది, అంటే దీన్ని బట్టి చూస్తే




మూడో విడత రెండు లక్షల రుణమాఫీలో కేవలం 10 లక్షల మంది వరకే మాఫీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి, మొత్తం 31 వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని చెప్పిన ప్రభుత్వం ఇంకా 23 వేల కోట్లను ఏ విధంగా ఎంత మంది రైతులకు మాఫి చేస్తుందో స్పష్టంగా బయట పెట్టాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, ఇప్పటివరకు మాఫీ చేసిన లెక్కల ప్రకారం ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు పొంతన లేకుండా పోతుంది, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆరోపణలు వస్తున్నాయి, ప్రభుత్వం రైతుల సంఖ్యను తగ్గించినట్లు రైతుల ఎంపికలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రైతుల సంఖ్య రుణమాఫీకి కావాల్సిన నిధుల వివరాలు స్పష్టంగా ప్రజలకు బయటపెట్టాలని పలు రైతు సంఘాల నాయకులు ప్రతిపక్ష పార్టీలు , వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు,

# విద్యార్థులకు ఏ ఇబ్బంది రావద్దు

### అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

### ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలి.



ఏటూరునాగారం(ములుగు) **(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: బాల సదనంలో విద్యార్థులు ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. బుదవారం ములుగు జిల్లా కేంద్రం లోని బాల సదరం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణ లత లెనినాతొ కలసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలసదనంలోని వసతులు , సౌకర్యాలను, పడుకునే గది తదితర గదులను, రికార్డులను పరిశీలించారు.బాలసదనములో ఉన్నటువంటి పిల్లల వివరములు వారు చదువుతున్న తరగతి, స్కూల్ వివరాలు, ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, బాల సదరం నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి సదరంలో



అందుతున్న సేవాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాల సదానంలో విద్యార్థులకు ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు చక్కగా చదువుకునేలా వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుమతి, డిసిపియూ బాలల పరిరక్షణ అధికారి కృష్ణవేణి, బాలసదనం చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్య, కౌన్సిలర్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని
### ఆర్డీవో కార్యాలయం లో వినతి పత్రం అందించిన మహమ్మద్ యాసీన్



మెట్ పల్లి,(గౌతమ్ న్యూస్): పట్టణం నుండి ఇబ్రహీంపట్నం వెళ్లే చాలా చోట్ల గుంతలు ఏర్పడ్డాయని ద్విచక్ర వాహనదారులు ఆ గుంత లో పడి ప్రమాదానికి గురవుతున్నారని అన్నారు గుంతలు పూడ్చడంలో ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు అలాగే వెంకటరావుపేట్ మైనార్టీ స్కూల్ వద్ద జాతీయ రహదారి కల్వర్టు చిన్నది కావడంతో రక్షణ గోడ సూచిక బోర్డు లేకపోవడం వల్ల వాహనదారులు తరచు కల్వర్టులో పడుతున్నారని తక్షణమే సూచిక బోర్డ్ ఏర్పాటు చేయాలని కల్వర్టు నిర్మాణం చేపట్టాలని మాజీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ యాసీన్ ఆర్డీఓ కార్యాలయం లో వినతి పత్రం అందించారు

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో, క్యాబ్ మోటర్ కార్మికుల సమస్యల పై ఇందిరాపార్క్ వద్ద ధర్నా
### రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): హైదరాబాద్ : ఆటో,క్యాబ్ మోటార్ రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికై హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద దీక్ష నిర్వహించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రసంగిస్తూ ఆటో క్యాబ్ మోటర్ రంగా కార్మికులు సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అన్ని సమస్యలు విన్నవించి పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తానని, అదేవిధంగా రాష్ట్రంలో రవాణా రంగ కార్మికులకు తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12,000 రూపాయలను ప్రభుత్వం ప్రకటించి అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జములయ్య ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం, యూనియన్ నాయకులు ఓమయ్య, యాదగిరి, ఇమ్రాన్ బిక్షపతి,భూక్య శ్రీనివాస్, అబ్బులు తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చూపిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన
### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (గౌతమ్ న్యూస్): ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి షేక్ ఆరిఫ్ కుమార్తె ఫౌజియాకు అవసరమైన చికిత్స కోసం రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అందజేశారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. కాకాని నగర్ కార్యాలయంలో కంచికచర్ల మండలం మోగులూరు కు చెందిన ఫౌజియా తల్లిదండ్రులకు చెక్కు రూపంలో సాయం సౌమ్య అందించారు. అసెంబ్లీ సమావేశాల్లో సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే సౌమ్య ఫౌజియా చికిత్సకు (కిడ్నీ సంబంధిత) సాయం కోరగా తక్షణమే స్పందించి రూ.10 లక్షలు ఆర్థిక సాయం సీఎం చంద్రబాబు సాయం అందించారని తెలిపారు. 17 నెలల చిన్నారి ప్రాణాలు కాపాడేందుకు సీఎం చూపిన ఔదార్యానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎన్నో కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి అందజేసినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరల తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతోమందికి ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి ద్వారా కోట్ల రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజా దర్బారులో అర్జీలు నమోదు చేసుకున్న వారికి వైద్య అవసరాల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ విధులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్ద మనసుతో అందజేస్తున్నారని తెలిపారు. ఏది ఏమైనా ఫౌజియా వైద్య సదుపాయం నిమిత్తం సీఎం ఆర్థిక సహాయం అందజేయడంపై ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల పార్టీ నేతలు పాల్గొన్నారు.

### మాయ మాటలతో గత ఐదేళ్లు మభ్యపెట్టిన వైసీపీకి
## ప్రజలు గట్టిగా గుణపాఠం చెప్పారు
### ఎన్డీఏతోనే అభివృద్ధి సాధ్యమని వైసిపి కౌన్సిలర్లు పార్టీని వీడి కూటమిలోకి వస్తున్నారు
### నందిగామ మున్సిపాలిటీ టిడిపి కైవసం కాబోతోంది ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (గౌతమ్ న్యూస్): రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తోందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. బుధవారం నాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండవ వార్డు కౌన్సిలర్ తానూరి రాము పార్టీని వీడి తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. స్థానిక కాకాని నగర్ కార్యాలయంలో పట్టణ పార్టీ నేతల నేతృత్వంలో తంగిరాల సౌమ్య పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా నిర్ణయాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తున్నారని అన్నారు. గత ఐదేళ వైసిపి మాయమాటలు చెప్పి కాలం వెళ్లబుచ్చారని, అభివృద్ధి ఏమీ చేయకుండా లేని వంద పడకల ఆసుపత్రి, కేంద్రీయ విద్యాలయం పై మాయ మాటలు చెప్పిన వారిని ప్రజలు ఛీత్కరించారని అన్నారు. అందుకే ఊహించని భారీ విజయంతో అటు రాష్ట్రంలో, ఇటు నందిగామ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో ప్రజలు ఆదరించి గెలిపించారని అన్నారు. ప్రజల నమ్మకాలకు అనుగుణంగా కూటమిపాలన ఉంటుందని పేర్కొన్నారు. కూటమితోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి వైసీపీ కౌన్సిలర్లు సైతం పార్టీని వీడి తమతో భాగస్వామ్యం అవుతున్నారని వివరించారు. త్వరలో నందిగామ నగర పంచాయతీని కూటమి కైవసం చేసుకోబోతుందని తెలిపారు. వైసీపీ కౌన్సిలర్లు పార్టీ జాయినింగ్ల విషయంలో కీలక పాత్ర పోషిస్తున్న పట్టణ పార్టీ నేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ పార్టీ నేతలు మరియు స్థానికులు పాల్గొన్నారు

### సంఘ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశములో
## కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకొనట జరిగింది




నందిగామ (గౌతమ్ న్యూస్): అధ్యక్షులుగా వెచ్చా ఉమామహేశ్వర గుప్తా ప్రధాన కార్యదర్శి కె.వి.ఎస్ ప్రసాదరావు కోశాధికారి వి ఎస్ ఆర్ కె ప్రసాద్ అసోసియేట్ అధ్యక్షులు ఎం సుదర్శనం చిరుమామిళ్ల అప్పయ్య. ఉపాధ్యక్షులు యు ధర్మారావు టి వీరాస్వామి గుంటి వెంకటరత్నం షేక్ ఖాసిం కార్యద ర్శులు ఎన్ అప్పారావు సిహెచ్ మల్లికార్జున రావు షేక్ ఖాదర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొంగర దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంఘం మరియు జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి పి పుల్లయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు కె.వి.ఎస్ రెడ్డి సహాయకులుగా ఉన్నారు. ఇంకా ఈ సభలో ఎన్టీఆర్ జిల్లా సంఘం అధ్యక్షులు బి లవ కుమార్ మరియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సానె రామ్మోహన్ రావు పాల్గొన్నారు. జిల్లా బాధ్యులు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగస్తులకు గల అనేక సందేహాలకు వారు సమాధానం ఇచ్చారు. ప్రభుత్వంతో జరుగుతున్న చర్చలు వాటి పర్యవసానాలు తెలియజేశారు. విశ్రాంత ఉద్యోగస్తుల సంక్షేమం కొరకు తీసుకొనుచున్న చర్యల గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో నందిగామ లోని విశ్రాంతి ఉద్యోగస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనముగా ఎన్నికైన కార్యవర్గమును అభినందించారు. నూతనముగా తిరిగి ఎన్నిక కాబడిన అధ్యక్షులు ఉమామహేశ్వర గుప్తా కార్యదర్శి కె వి ఎస్ ప్రసాదు రావు కోశాధికారి వి ఎస్ ఆర్ కె ప్రసాదు కె దుర్గా ప్రసాదు తదితరులు సభ్యులకు ధన్యవాదాలు తెలియచేశారు . ఈ సభలో ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు మండాది వెంకటేశ్వర్లు ఏ నీలకంఠయ్య వారి వారి ఉద్యమ

# ఎస్ఎఫ్ఐ నందిగామ మండల కమిటీ విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

### నందిగామ ఆర్డీవో రవీంద్ర రావు గారికి వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



నందిగామ (గౌతమ్ న్యూస్): ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న నాడు నేడు పనులు పూర్తి చేయాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ %ు% మెస్ చార్జీలు విడుదల చేయాలని కోరుతున్నాము,జీవో నెంబర్ 77 రద్దుచేసి ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే పీజీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అందించాలని కోరుతున్నాము,ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మరియు 172 ు1, ు 2 పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరుతున్నాము,డిగ్రీ విద్యలో ఆన్లైన్ అడ్మిషన్లు రద్దు చేయాలని,మేజర్ మైనర్ వ్యవస్థను తొలగించాలని కోరుతున్నాము,పాఠశాలలో తెలుగు,ఇంగ్లీష్ సమాంతర మీడియాలలో బోధన అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాము,పాఠశాల విద్యలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన 117 జీవో ప్రాథమిక విద్యకు ఉరితాడుగా మారింది.కావున జీవోను రద్దు చేయాలని,తరగతుల విలీనం పేరుతో విలీనం అయిన పాఠశాలలను తిరిగి యధావిధిగా కొనసాగించాలని కోరుతున్నాము,జీవో 42, 50,52 ల ద్వారా గత ప్రభుత్వం ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రైవేటుపరం చేసినా వాటిని ఎయిడెడ్ విద్యాసంస్థలుగా తిరిగి కొనసాగించాలి. జీఓ 35 రద్దు చేసి పూర్తి ఎయిడ్ ఇవ్వాలని కోరుతున్నాము.గత వైస్సార్సీపీ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీట్లు అమ్ముకునే విధంగా 107,108 జీఓ లను రద్దు చేయాలని కోరుతున్నాము,యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు స్క .ఖజా,ప్రయోదర్, వెంకటేష్,అభిషేక్, నరసింహారావు, ప్రేమ్ కుమార్,నాయకులు తదితరులుపాల్గొన్నారు

## ఉస్తేపల్లి, కాసరబాద స్కీం ల ప్రారంభించి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (గౌతమ్ న్యూస్): ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలంలోని ఉస్తేపల్లి, కాసరబాద పంపింగ్ స్కీం ల నుండి నీటిని విడుదల చేశారు. ముందుగా ఎత్తిపోతల పథకాల వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కు ఇరిగేషన్ అధికారులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం కృష్ణా నీటికి హారతి ఇచ్చి పంపులను ప్రారంభించారు. ముందుగా కృష్ణానదికి పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి వైసీపీ పాలనలో ఎత్తిపోతల పథకాలన్నీ పనిచేయకుండా పోయాయని, మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటికి మరమ్మతులు చేసి నీటిని విడుదల చేయడం జరుగుతోందన్నారు. ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. వానా కాలం సాగుకు రైతులు సిద్ధమయ్యారని, వారికి ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా సరైన సమయంలో నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అంకితం ఇచ్చే విధంగా కార్యాచరణలు రూపొందిస్తామన్నారు. దాములూరు - వైకుంఠపురం పనులను చంద్రబాబు నాయుడు గారికి ఆలోచనలో ఉన్నట్లు తెలియజేశారు. 1వతేదీన ఉదయం 5-30 గంటలకు గ్రామస్థాయిలో కూటమి నేతలు, అధికార సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి 6 గంటలకే పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. అంతకుముందు బొబ్బిళ్ళపాడు చెరువు కాలువ పూడిక తీతా పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల పార్టీ నేతలు, పెద్ద ఎత్తున రైతన్నలు పాల్గొన్నారు

# రుణమాఫీ కోల్పోతున్న రైతన్న



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): పంట రుణాల రెన్యువల్ లో అక్రమాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి వ్యవసాయ శాఖ అధికారులు సహకారం అందించడంతో సిబ్బంది అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని మండలంలో జోరుగా చర్చ సాగుతుంది అధికారులు పాలకవర్గం పర్యవేక్షణ లోపంతో నల్లబెల్లి పిఎసిఎస్ లో పలు అక్రమాలు జరిగాయని అన్నదాతలు వాపోతున్నారు నల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులు డిసిసి బ్యాంకులో పంట రుణాలు తీసుకున్నారు ప్రభుత్వం పంట రుణాలను మాఫీ చేస్తుందని భావించిన వారు క్రమం తప్పకుండా రెన్యువల్ చేసుకుంటున్నారు ఈ క్రమంలో రైతులకు సంబంధించిన ఆధార్ పట్టా పాసు బుక్ తదితర వివరాలు సిబ్బంది ఆన్లైన్ చేయాల్సి ఉంది ఆధార్ కార్డు నంబర్లు రైతుల నుంచి సేకరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పిఎసిఎస్ సిబ్బంది స్థానిక వ్యవసాయ అధికారులను ఆశ్రయించారు. రైతులకు సంబంధిత ఆధార్ నంబర్లు కావాలని కోరడంతో రైతుబంధుకు సంబంధించిన వివరాలను అందించారు వ్యవసాయ శాఖ అధికారుల నుంచి తీసుకున్న ఆధార్ నంబర్లు పూర్తి స్థాయిలో సరిచేయకుండా ఇంటిపేరు పేరు పేరు ఒకేలా ఉన్న వారి పంట రుణాలకు ఇతరుల ఆధార్ వివరాలు ఆన్లైన్ చేశారు కానీ ఏమీ పట్టించుకోని డిసిసి బ్యాంక్ అధికారులు పంట రుణాలు పంట రుణాల రెన్యువల్ ప్రక్రియ కొనసాగించారు దీంతో పంట రుణాలకు సంబంధం లేని రైతులకు ప్రభుత్వం మాఫీ చేసినట్లు ఎస్ఎంఎస్లు వస్తున్నాయి లక్ష లోపు రుణాలు తీసుకున్న రైతుల ఆధార్ నంబర్ ఇతరుల బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయడంతో లక్షకు పైగా అప్పుందని రికార్డులో చూపడంతో వీరికి మాఫీ వర్తించకుండా పోయింది విషయం తెలుసుకున్న బాధిత రైతులు ఒక్కొక్కరుగా నల్లబెల్లి ప్రాథమిక సహకార సంఘం వద్దకు చేరుకొని సిబ్బందిని పాలకవర్గాన్ని నిలదీస్తున్నారు రెన్యువల్ లో పొరపాట్లను సరిచేసి రైతులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. నర్సంపేట స్టేట్ బ్యాంకులో క్రాఫ్ లోన్ తీసుకున్న గత ఏడాది డిసెంబర్ 12వ తేదీ నాటికి రూ 55,297 రూపాయలు బకాయి ఉంది ప్రభుత్వం లక్ష లోపు అప్పు మాఫీ చేసింది కానీ మాకు రాలేదు నాకు నల్లబెల్లి పిఏసిఎస్ లో సభ్యత్వమే లేకుండా రుణం ఎలా ఉంటుంది ఆధార్ కార్డు తప్పుగా నమోదు చేయడంతో ఇలా జరిగిందని చెప్పారు మాఫీ అయ్యేలా చూడాలని భూక్య సునీత అనే మహిళా రైతు కోరారు

## వనమహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన హరితవనాలను పరిశీలించిన




### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో కలిసి లక్ష్మీదేవి పల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ మోడల్ అంగన్వాడి మరుగుదొడ్లు మరియు రేగళ్ల, బావోజీ నగర్ తండాల్లో ఏర్పాటుచేసిన హరితవనాలను పరిశీలించారు. ముందుగా లక్ష్మీదేవి పల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద అంగన్వాడీ పాఠశాలలో చిన్నపిల్లలు మరియు గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన మోడల్ మరుగుదొడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వనమోహత్సవంలో భాగంగా రేగళ్ల మరియు బావోజి తండాల్లో హరితవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమం అని రాష్ట్రంలో అడవులను పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేగళ్ల గ్రామంలో ఖాళీగా ఉన్న 12 ఎకరాల అటవీ ప్రాంతంలో 6000 మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా నాటామని తెలిపారు. నాటిన మొక్కల్లో ఉసిరి, చింత, నేరేడు, వేప,రాగి,వెలగా, సీతాఫలం మరియు మామిడి తదితర మొక్కలు ఉన్నాయని తెలిపారు.మొక్కకు మొక్కకు మధ్యసరైన దూరము మరియు ఒక పెద్ద మొక్క తదుపరి ఒక చిన్న మొక్క ఉండే విధంగా ప్లాంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. వచ్చే బుధవారం ఉదయం 6:30 గంటలకు గ్రామంలోని యువకులతో పాటు నేను కూడా వస్తాను అందరం కలిసి నాటిన మొక్కలకు పాదులు చేద్దాం అని తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా స్థానిక అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో ప్రయోగాత్మకంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఒక నీటి కుంట ఏర్పాటు చేసి అజోల్లా పంపకం చేపట్టాలని సూచించారు. అనంతరం మైలారం గ్రామంలో మునగ ప్లాంటేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంటను వేస్తున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అందుతాయని తెలిపారు. రైతులు ఒక పంట మీదనే ఆధారపడకుండా సీజన్ వారీగా పంటను పండిస్తూ, ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవిపల్లి, ఎంపీ ఓ, అసిస్టెంట్ ఇంజనీర్, ఏపీవో ఈజీఎస్, గ్రామపంచాయతీ సెక్రటరీ, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ లో బోర్ వేయించిన ప్రముఖ సంఘ సేవకులు

### తన సొంత నిధుల నుండి మంచినీటి సమస్యను పరిష్కరించిన

### బి ఆర్ ఎస్ తాజా మాజీ శివంపెట్ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా





నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో కొన్ని రోజుల నుండి నీటి సమస్య ఉందని విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకుని, తన సొంత నిధుల నుండి, ఈరోజు రత్నాపూర్ గ్రామంలో, తాజా మాజీ, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా,బోర్ వేయించడం జరిగింది, తాజా మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ, గత బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా, నేను ప్రతి ఒక్క గ్రామంలో, నా సొంత నిధుల నుండి, తోచినంత సహాయ సహకారాలు అందజేశానని అన్నారు, ఇప్పటికైనా, నా దగ్గరికి సమస్య ఉందని వచ్చిన వాళ్లకి, కూడా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో, తాజా మాజీ సర్పంచ్, బొగ్గుల యాదగిరి, మాజీ సర్పంచ్ శంకర్, శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ముత్తగాల లక్ష్మీ నరసయ్య అశోక్ సెట్,రవీందర్ గౌడ్ భాస్కర్ చిక్కుడు బాల్లేష్, కుమ్మరి వీరేష్, బొల్లు భాస్కర్, ఓట్ల శ్రీనివాస్,యూత్ సభ్యులు గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుతున్న బి.వి.ఎస్ శర్మ నీ సన్మానించిన

### సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జి.వెంకటేశ్వర రెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం ఆఫీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈనెలలో పదవీ విరమణ పొందుతున్న బి.వి.ఎస్ శర్మ కి సన్మానం కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమము కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షతలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) జి. వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పదవి విరమణ పొందుతున్న బి.వి.ఎస్ శర్మ కి ఘనంగా పుష్పగుచ్చంతో మరియు శాలువాలతో కొత్తగూడెం ఏరియాలోని అధికారులు మరియు జీఎం కార్యాలయంలోని అధికారులందరూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.వి.ఎస్ శర్మ, డి.జి.ఎం. (ఎం.వి.టి.సి) కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు తో పాటు ఎస్.ఓ.టు జీఎం జి వి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత, డీజీఎం (ఐ ఈ డి) ఎన్. యోహాను, జీకేటీసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం శ్రీ రమేష్, అధికారులు పాలడుగు శ్రీనివాస్, కే.వి.ఆర్ . ప్రకాశ్, కరీముల్లా, వి.మధుకర్, తోట సత్యనారాయణ, ఎస్. సదానందం, ఎస్. శ్రీ రామచంద్ర మురళి, మదన్మోహన్, బి మాధవ్, ఎ. ఉపేందర్ బాబు, అనిల్, బి. శంకర్, శేషశ్రీ, ఎం. శ్రావణ్ కుమార్, జి.సంఘ మిత్ర, మరియు ఇతర అధికారులు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుక్క కాటుకు రేబిస్ వ్యాక్సిన్

### పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి

### డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సారంగం





మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.కళావతి బాయ్ ఆదేశానుసారం, డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సారంగం మరిపెడ పి.హెచ్.సి పరిధిలోని, ఎడ్జర్ల సబ్ సెంటర్ (ఎడ్జర్ల) సందర్శించడం జరిగింది. ఇటీవల కుక్క కాటుతో చనిపోయిన ఇంటిని సందర్శించి, వివరాలు తెలుసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ, వీధి కుక్కలు ఉన్నచో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కుక్క కాటుకు రేబిస్ వ్యాక్సిన్ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉండునని, టీకాలు వేయించుకోవాలని, ప్రజలందరికీ అవగాహన కల్పించాలని, అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి 5 సంవత్సరాలలో పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, వెంకటేశ్వర్లు హెచ్ ఈ ఓ, వైద్యాధికారులు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ నవీన్ కుమార్

## పీపీ చిల్కమరి వెంకటేశ్వర్లుని సత్కరించిన

### మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): గంజాయి కేసులో పట్టుబడ్డ నిందితుడికి తమ వాదనతో 20 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష పడుటకు కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిల్కమరి వెంకటేశ్వర్లు ని



సన్మానించిన మహబూబాబాద్ ఎస్పీ. గంజాయి రవాణా కేసులో ఇద్దరికీ 20 సంవత్సరాలు కఠిన కారాగారా శిక్ష, ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల జరిమానా పడటంలో కోర్ట్ వారికి కావాల్సిన సాక్షాధారాలు ప్రవేశపెట్టడంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన డోర్నకల్ కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ( సి.ఓ.డి ) నవీన్ కుమార్ ను కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ పవన్ కుమార్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది. సన్మాన కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, డోర్నకల్ సీఐ ఉపేందర్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా,



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివ్వంపేట మండల పరిధిలోని దంతాన్ పల్లి గ్రామానికి చెందిన కుల్ల సత్యనారాయణ, భార్య మరణించిన విషయాన్ని గ్రామస్తులతో తెలుసుకున్న శివ్వంపేట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా, బుధవారం నాడు బాధిత కుటుంబానికి తమ సొంత నిధుల నుండి గ్రామ నాయకులతో 8 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో లింగం,గొల్ల మధు, గడ్డం రాజు, గొల్ల నాగేందర్, నంచారి వేణు,గొల్ల యాదగిరి, నెల్లూరు, శివశంకర్ నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

# తల్లి పాల వారోత్సవాలు ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి భాయి





మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే త్రాగించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి భాయి కాన్పు అయిన వెంటనే వచ్చే ముర్రు పాలు ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు పురస్కరించుకొని జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ కాన్పు అయిన మొదటి కొద్ది రోజులు తల్లిపాలు చిక్కగా, పసుపు రంగులో ఉంటాయని, దీనిని ముర్రుపాలు లేదా కొలస్ట్రం అంటారని ఇందులో ప్రోటీన్లు, మరియు రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని వీటికి తోడుగా విటమిన్ ఎ,బి లతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందని ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటివని ఇవి అమృతంతో సమానమని ఆమె తెలిపారు. ముర్రుపాలతో శిశువులు చక్కగా పెరుగుతారని అప్పుడే పుట్టిన బిడ్డ ప్రేగులకు జీర్ణశక్తిని బాగా ఉంచడంలో తోడ్పడతాయి. అంతేకాక, కామెర్లు, మరియు విరేచనాల వంటి ప్రమాదకరమైన రోగాల నుండి కాపాడతాయని 6 నెలలదాకా తల్లిపాలివ్వటం అత్యంత ప్రయోజనకరం అని అన్నారు. తల్లిపాలు బిడ్డకు అత్యంత సహజమైన, సురక్షితమైన మరియు పుష్టికరమైన ఆహారం, సీసా పాలు త్రాగే పిల్లల కన్నా తల్లిపాలు త్రాగే పిల్లలు ఎక్కువ బలంగా తెలివిగా వుంటారు వారికి రోగాలను ఎదుర్కునే శక్తి ఎక్కువగా వుంటుంది. తల్లి పాలు తేలికగా అరుగుతాయి. ఇవి శుభ్రంగా మరియు ఎటువంటి క్రిములు లేకుండా వుంటాయి. తల్లిపాలు పిల్లల శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, ఆస్తమా మరియు చర్మవ్యాధుల నుండి రక్షిస్తాయి. తల్లిపాలు త్రాగే బిడ్డ యొక్క దవడలు బాగా బలపడతాయి. బిడ్డకు పాలు త్రాగించే తల్లికి మనసులో తృప్తితో పాటు, నెలసరిలో రక్తస్రావం కూడా తక్కువగా ఉంటుంది. పాలిచ్చినంత కాలం మర్చి గడ్డం రాకుండా గడ్డ నిరోధకంగా కూడా పని చేస్తుంది. కేవలం తల్లిపాలే బిడ్డ యొక్క మానసిక మరియు శారీరక వికాసానికి అవసరమైన పోషణ ఇస్తాయి. పగలూ, రాత్రీ కలిపి బిడ్డకు కనీసం 8-10 సార్లు పాలివ్వాలి. వయస్సు 0 నుండి 6 నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే పై ఆహారం వద్దు 7 నుండి 8 నెలలు తల్లిపాలు 3 సార్లు, ఆహారం, 9 నుండి 11 నెలలు, తల్లిపాలు ం 4 సార్లు, ఆహారం ఇవ్వాలి.

#### చేయవలసినవి

బిడ్డ పుట్టిన గంటలోగా తల్లిపాలు త్రాగించాలిడం దీనివల్ల పాలు బాగా పడి బిడ్డకు సమృద్ధిగా పాలు లభిస్తాయి. కాన్పుకాగానే వచ్చే మొదటి చిక్కని, పసుపు రంగులో ఉండే ముగ్గుపాలు బిడ్డకు తప్పిన త్రాగించాలి. సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఈ ముర్రుపాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తల్లికి లేదా బిడ్డకూ ఒకవేళ ఒంట్లో బాగా లేకపోయిన బిడ్డకు పాలివ్వడం మానవద్దు. బిడ్డను ఒకవేళ విరేచనాలు అవుతున్నా తప్పకుండా తల్లిపాలే ఇవ్వాలి. తల్లి ఎప్పుడూ తగినంత సంతులిత ఆహారం తీసుకుంటూ ఉండాలి.

#### ఇలా చేయవద్దు

పంచదార నీళ్ళు తేనె, ఆవుపాలు లేదా మేకపాలు, వన, గోమూత్రం బిడ్డకు పట్టవద్దు. 6 నెలలు పూర్తయ్యే వరకూ బిడ్డను తల్లి పాలు తప్ప మరి ఏ ఇతర పదార్థాలు ఇవ్వవద్దు. బిడ్డకు ఏ రుతువులోనైనా మంచినీరు పట్టనక్కర లేదు. సీసా పాలు కూడా ఇవ్వవద్దు బిడ్డకు పాలిచ్చే సరైన విదానం బిడ్డ తల మరియు శరీరం అడ్డంగా ఉండేలా పట్టుకోవాలి. బిడ్డ తల స్తనం వైపుకి, ముక్కు చనుమొన వైపుకి ఉండాలి. బిడ్డ శరీరం పూర్తిగా తల్లి ఒడిలో ఉంచినందువల్ల బిడ్డకు చక్కటి ఆసరా లభిస్తుంది. దీని వల్ల తల్లి మరియు బిడ్డకు చక్కని అనుబంధం ఏర్పడుతుంది మరియు బిడ్డకు వెచ్చదనం లభిస్తుంది. బిడ్డ నోరు తెరవగానే చనుమోనను బిడ్డ నోటికి అంధించాలి. బిడ్డ యొక్క క్రింది పెదవి, చనుమొన పూర్తిగా బిడ్డ నోటిలోకి వెళ్ళాలి. బిడ్డకు రెండు స్తనాల నుంచి పాలు త్రాగించాలి. ఒక స్తనంలో పాలు బిడ్డ పూర్తిగా త్రాగటానికి దాదాపు 20 నిముషాలు పడుతుంది. బిడ్డకు పాలివ్వాలని తల్లికి స్వయంగానే స్తనాలు నిండినట్లు ఉండటం ద్వారా తెలుస్తుంది. అందువల్ల, పాలిచ్చిన ప్రతిసారి, తల్లికి మనసులో తృప్తిగా ఉంటుంది. ఇది మరింత పాల ఉత్పత్తికి దోహదపడుతుందని డి.ఎమ్.హెచ్.ఓ తెలిపారు.

## మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా, వ్యాధులు రాకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలి

### జిల్లా వైద్య, ఆరోగ్యశాఖధికారి డాక్టర్ బి.కళావతి భాయి



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖధికారి డాక్టర్ బి.కళావతి భాయి ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలను 12 వారాల్లో నమోదు చేయాలని, ప్రసవాలన్నీ గవర్నమెంట్ హాస్పిటల్లో జరగాలని, రికార్డ్స్ అన్నీ పరిశీలించి, రికార్డ్స్ అన్ని అప్డేట్ చేసుకోవాలని ఆదేశించడం జరిగింది. కీటకజనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా, వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా, దోమతెరలు వాడాలని, సూచించడం జరిగింది. అదేవిధంగా గోపాల్ పూర్ అంగన్వాడి సెంటర్ ను రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమము, ఆర్.బి.ఎస్.కే టీం గోపాల్ పురం హైస్కూల్ లో విద్యార్థిని పవిత్ర, తండ్రి పాపయ్య, కాంజినెంటల్ హార్ట్ డిసీస్ కేసును గుర్తించడం జరిగింది. పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, పర్సనల్ హైజిన్ గురించి అవగాహన కల్పించాలని, చేతులు శుభ్రపరుచుకునే విధంగా అవగాహన కల్పించాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, టాయిలెట్స్ శుభ్రంగా ఉంచుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.పి హెచ్.ఎన్.ఓ మంగమ్మ, ఆర్.బి.ఎస్.కే టీం వైద్యాధికారులు డాక్టర్ సాయి లక్ష్మి, ఫార్మసిస్ట్ మరియు ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడి టీచర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు విజయవంతం చేయాలి

### ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష , వసుమతి



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివ్వంపేట మండలం ఆగస్టు 1నుండి 7వ తేదీ వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని ఐసిడిఎస్ శివ్వంపేట మండలం సూపర్వైజర్ సంతోష, వసుమతి తెలిపారు. బుధవారం మండలంలోని కొత్తపేట , చిన్న గొట్టిముక్కల,లలో గోమరం,శివ్వంపేట సెక్టార్ అంగన్వాడీ టీచర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడీల రిపోర్టు తనిఖీ చేశారు. మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల లో సమయపాలన పాటించాలన్నారు. ఆట పాటలతో పిల్లలకు విద్యాబోధన చేయాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు అన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలన్నారు. ప్రతి నెల అంగన్వాడి రిపోర్టులతో పాటు ఆన్లైన్ పనులు పూర్తి చేయాలని తెలిపారు.

## నాలుగో వార్డ్ కౌన్సిలర్ మాచర్ల స్రవంతి కి నివాళులర్పించారు



మరిపెడ (గౌతమ్ న్యూస్): మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ మాచర్ల స్రవంతి సంస్మానార్ధం సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశంలో సభ నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం ఆమె గురించి మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోతు సింధూర మాట్లాడుతూ.స్రవంతి నిరంతరం ప్రజా శ్రేయస్స కోరే ఆత్మీయంగా పాటుపడే వ్యక్తి తోటి సభ్యులతో కలిసి గట్టిగా ఉంటూ నిరంతరం వారి వార్డుకు ఏ సమస్య వచ్చినా అభివృద్ధి గురించే మాట్లాడేదని ఆమెను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మొదటి బుచి రెడ్డి కమిషనర్ వెంకట స్వామి, కౌన్సిలర్లు కౌసల్య, గణేష్ , ఏడెల్లి పరశురాములు,కిషన్ , సుజాత,వెంకన్న పదావత్ హాథీరామ్ భయ బిక్షం,ఊరుకొండ శ్రీనివాస్ రేఖలలిత వెంకటేశ్వర్లు, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## 29వ సారి ఏబి పాజిటివ్ రక్తదానం చేసిన కొల్లి జాన్సన్



హన్మకొండ (గౌతమ్ న్యూస్): మడికొండ , హనుమకొండ సైయంట్ లిమిటెడ్ కంపెనీ లో సీనియర్ సిస్టమ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా , సఖినేటిపల్లి మండలం , రాజోలు గ్రామానికి చెందిన కొల్లి ఆనంద్ శేఖర్ - సుధ దంపతుల కుమారుడు " కొల్లి జాన్సన్ ".హనుమకొండ గవర్నమెంట్ వెటర్నరీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పోరిశెట్టి జయసుధ కు డెలివరీ కోసం అత్యవసరంగా ఏబి పాజిటివ్ రక్తం అవసరం ఉండగా , ఏబి పాజిటివ్ రక్తం దొరకక ఇబ్బంది పడుతూ కుటుంబ సభ్యులు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నెరాజు ( స్విమ్మర్ రాజు ) ను సంప్రదించగా , వెంటనే ఏబి పాజిటివ్ రక్తదాత " కొల్లి జాన్సన్ " కు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి , కాకతీయ బ్లడ్ సెంటర్ హనుమకొండ కు వెళ్ళి 29వ సారి రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసిన " కొల్లి జాన్సన్ " ను బ్లడ్ డోనర్ , బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , తూనం రాము , బిటుకూరి యాకయ్య లు అభినందించడం జరిగింది.

## పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీలో మాటల యుద్ధం



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. సభలో ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధ తారాస్థాయికి చేరింది. సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్ష నాయకుడు సభకేరారు.. కేటీఆర్ మాత్రం ప్రభుత్వా నికి సహకరిస్తామంటే ఎలా నమ్మాలి? అంటూ ప్రశ్నించారు. ఆ అక్కలు ఇక్కడ ముంచి అక్కడ తేలారు..వారి మాటలు వింటే కేటీఆర్ జూబ్లీబస్టాండ్ ముందు కూర్చోవాల్సి వస్తుంది అంటూ సబిత ఇంద్రారెడ్డిని ఉద్దేశిస్తూ రేవంత్ వ్యాఖ్యా నించారు. దీంతో అసెంబ్లీలో గందర గోళ పరిస్థితి ఏర్పడింది. రేవంత్ వ్యాఖ్యలపై సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఒక తమ్ముడుగా రేవంత్ రెడ్డిని ఆశీర్వదించాను. కాంగ్రెస్ పార్టీలోకి వస్తే మీకు మంచి భవిష్యత్తు ఉంటుం ది.. సీఎం స్థాయికి వెళ్తావ్ అని నేను ఆశీర్వదించాను. కానీ, ఆయన నన్ను టార్గెట్ చేస్తూ మాట్లాడుతున్నాడు. నన్ను ఎందుకు అవమాని స్తున్నావ్.. నేను ఏం తప్పు చేశా? నేను ఏం మోసం చేశా అంటూ రేవంత్ రెడ్డిని సబిత ప్రశ్నించారు. కేసీఆర్ ఇంటి మీద వాలిన కాకి.. నాఇంటిపై వాలడానికి వీలులేదని చెప్పారు.. ఈ రోజు బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ను ఎందుకు పార్టీలో చేర్చుకుంటున్నారంటూ రేవంత్ రెడ్డిని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. సబిత ఇంద్రారెడ్డి వ్యాఖ్య లకు రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు చర్చ ఉంటుం ది. వ్యక్తిగతంగా జరిగిన చర్చను సబితక్క సభలో పెట్టింది. నువ్వు కాంగ్రెస్ లోకి వస్తే ముఖ్య మంత్రివి అవుతావని సబితక్క నాకు చెప్పింది.నిజమే కాని మల్కాజ్ గిరి పార్ల మెంట్ నుండి పోటీ చేయ మని నాకు సబితక్క చెప్పి తాను బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళింది. నన్ను మోసం చేసిన సబిత క్కతో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్ కు చెప్పాను. నేను చెప్పే మాట నిజమా కాదా? సబితక్క గుండెపై చేయి వేసుకొని చెప్పాలి. గవర్నర్ ను రిసివ్ చేసుకొని తిరిగి వచ్చి అందరికీ సమాధానం చెప్తానని రేవంత్ రెడ్డి అన్నారు..

## తెలంగాణ గవర్నర్ గా జిష్ణు దేవ్ వర్మ ప్రమాణ స్వీకారం



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ గవర్నర్ గా బుధవారం ప్రమాణ శ్రీకారం చేశారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే బుధవారం ఆయన తో ప్రమాణం చేయించారు. త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా 2018 నుంచి 2023 వరకు ఆయన పనిచేశారు. 1990లో ఆయన బీజేపీలో చేరారు. త్రిపురలో రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ వర్మను ఇటీవలనే రాష్ట్రపతి తెలంగాణ గవర్నర్ గా నియమించారు. రాజ్ భవన్ లో గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారు లు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యే నిర్వాకం, మున్సిపల్ చైర్మెన్, గత కమీషనర్ ల వల్లే మూడు కోట్ల జంక్షన్ అభివృద్ధి పనుల నిర్లక్ష్యం అంటూ సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నిరసన, ఆందోళన

మానుకోట(గౌతమ్ న్యూస్): జిల్లా మున్సిపాలిటీ కేంద్రం నందు ఐదు రోడ్ల కూడలి అయిన మూడు కోట్ల జంక్షన్ అభివృద్ధి పనులు 2019 నుండి నేటి వరకు 5 ఏళ్ళు గడుస్తున్న ఎలాంటి అభివృద్ధి జరగడం లేదు. రోడ్డు అభివృద్ధి పనుల కోసం మూడు కోట్ల సెంటర్ ఇంటి యజమానులు స్వచ్ఛందంగా విలువైన భవనాలు స్థలాలను వదులుకోవడం జరిగింది. ఆనాటి శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ ఈ మూడు కోట్ల జంక్షన్ పనులకు ఆటంకంగా ఉన్నారు. ఈ ముగ్గురు మానుకోట జిల్లాలో ఉన్నన్ని రోజులు ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదు.





మున్సిపల్ చైర్మన్ కమిషనర్లు తోడుదొంగలై మహబూబాద్ మున్సిపాలిటీ ప్రాంతాన్ని దోచుకుంటున్నారు. వీరికి తోడు టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం వలన మూడు కోట్ల సెంటర్ కి ఈ దుస్థితి వచ్చింది. మూడు కోట్ల జంక్షన్ అభివృద్ధి అయితది అని ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్న మూడు కోట్ల సెంటర్ ప్రజలు, తొర్రూరు వరంగల్ హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు, కేసముద్రం మీదుగా వరంగల్ వెళ్లే ప్రయాణికులు, మూడు కోట్ల సెంటర్ నుంచి గేటు కి వెళ్లే వాహనాలు సైతం ఇబ్బందికరంగా మారింది. ఈ జంక్షన్ కి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో మానుకోట ప్రజలకు తెలియజేయాలి. అదేవిధంగా మానుకోట మున్సిపాలిటీ కేంద్రంలో డివైడర్ అభివృద్ధి చేసి లైట్లు మాత్రం అంతంత మాత్రమే వదిలేశారు. లైట్లు సరిగ్గా పనిచేయక, టెండర్ వేసిన వ్యాపారస్తులు కూడా కంటికి కానరావడం లేదు. రాత్రి పడితే చీకటిగా ఉండి, ఎక్కడా ఇలాంటి వాహనం ఢీకొంటుందో, చీకటిలో ఎలాంటి ఆక్సిడెంట్ అవుతుందో అని భయాందోళనలో ప్రజలు రోడ్డుపై ప్రయాణిస్తున్నారు. ఇప్పటికైనా నూతన శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, మున్సిపల్ చైర్మన్, కమిషనర్లు ఈ మూడు కోట్ల జంక్షన్ ను అభివృద్ధి చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు. ఈ రాస్తారోకో, నిరసన కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి, వెలుగు శ్రవణ్, అశోక్, మాలోత్ రవీందర్, ఎండి మహేబూబ్, నాగెల్లి యాకమ్మ, రమేష్, హర్షవర్ధన్, శంకర్, మల్లికార్జున్, తండా శ్రీనాథ్, సింగ శీను, రమేష్, కుమార్, సిపిఐ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ఆగష్టు 3,4, న మధ్యప్రదేశ్ భూపాల్ గౌడ జాతీయ సమ్మేళనను జయప్రదం చేయండి



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): ఆగష్టు 3, 4 తేదీలలో మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భూపాల్ పట్టణం కోలార్ రోడ్ లోని ఆర్ ఎన్ ఎమ్ ఎల్ ఎంసీటీ యునివార్సిటీ సభ మందిరంలో గౌడ జాతీయ సమ్మేళనం, గౌడ వదు వరులను పరిచయ వేదిక నిర్వహించడం జరుగుతుంది. ఈ సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్రం నుండి 20 మంది ప్రతినిధుల బృందం మోకుదెబ్బ ఆధ్వర్యంలో వెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమర వేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్ గౌడ్, జాతీయ కోశాధికారి బాలేషం గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్, ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్, రాష్ట్ర నాయకులు కదిరే ఆంజనేయులు గౌడ్, పచ్చిమడ్ల స్వామి గౌడ్, గుండ్ల పృథ్వీరాజ్ గౌడ్, లతో పాటు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొంటారు. ఈ సమ్మేళనంలో దేశంలోని వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో పిలవబడే గౌడ కులస్తులందరి ఒకే తాటిపైకి తెచ్చి గౌడ జాతిని ఐక్యం చేయడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం గౌడ వదు వరులను పరిచయ వేదిక ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వివిధ దేశాలలో స్థిరపడిన గౌడ జాతి వదు వరులు పాల్గొనడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని దేశంలోని గౌడ, శెట్టి, బలిజ, శ్రీశైన, యాత, నాడర్, ఈడిగ, ఏజువా, జైస్వాల్, గుప్త, కలుచూరి, వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్ల తో ఉన్న గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆగష్టు 3, 4 న జరిగే గౌడ జాతీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాం.

## మహిళా జర్నలిస్టు మెండెం రమణ మృతి బాధాకరం

### టీఎస్ జేఏ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి



హుజూర్నగర్(గౌతమ్ న్యూస్): సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టుగా కొనసాగుతూ మంగళవారం హఠాన్మరణం చెందిన మహిళా జర్నలిస్టు మెండెం రమణ మృతి బాధాకరమని చిన్న మీడియాలో కొనసాగుతున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు. సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మహిళా జర్నలిస్టు మెండెం రమణ,మరణ వార్త విని అసోసియేషన్ నాయకులతో కలిసి వెళ్లి ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఎలాంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు మీడియా రూపకంగా ఉచిత సేవ చేస్తున్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టులను అన్ని రకాలుగా ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పేదరాలైన రమణ కుటుంబాన్ని ప్రభుత్వ పెద్దలు అధికారులు స్వచ్ఛంద సేవా సంస్థల వారు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తోటి సహచర జర్నలిస్టులు అందరూ ఆదుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ఆమెకు నివాళులర్పించిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగంపల్లి నాగబాబు,హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు అల్వాల రవికుమార్,గౌరవ అధ్యక్షుడు చిలక సైదులు,గౌరవ సలహాదారులు బరిగల వీరయ్య, గొబ్బి రాము,సీనియర్ జర్నలిస్టు ఒగ్గు ఇస్సాకు,ప్రసాద్ మహేష్, సూర్యాపేట పట్టణ కోశాధికారి తిరుపతి శ్రీనివాస్ ఇతర జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## రిటైర్డ్ తర్వాత ప్రజాసేవకు అంకితం కావాలి

### వేముల సాంబయ్య గౌడ్



నర్సంపేట (గౌతమ్ న్యూస్): రిటైర్మెంట్ తర్వాత ప్రజాసేవకు అంకితం కావాలని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీలో లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని జెడ్ పి హెచ్ ఎస్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలు ఉదయగిరి ఉమాదేవి పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శాంతి కుమారి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ,రిటైర్డ్ ఎంఈఓ గండి లింగయ్య గౌడ్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో అన్నింటికన్నా నిస్వార్ధమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదని సేవ అని,భావి భారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. అనంతరం ఉమాదేవి దంపతులను శాలువాతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రెటరీ పట్టాభి , రమాదేవి , ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సదాశివుడు, గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం కాంతారావు, పి ఆర్ టి యు అసోసియేటివ్ అధ్యక్షులు ఉమామహేశ్వర్ , సూచన శ్రీనివాస్ రావు , చెన్నారావుపేట ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ , చెన్నారావుపేట పిఆర్టియు మండల ప్రెసిడెంట్ పూజారి సురేందర్, ప్రధాన కార్యదర్శి భానుమతి, వెంకన్న, పీఏ సీపీఎస్సీయు అధ్యక్షుడు పాత శ్యాంప్రసాద్ , ప్రధాన కార్యదర్శి శీలం మల్లయ్య పాల్గొన్నారు.

## గణాంక దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ (గౌతమ్ న్యూస్): సామాజిక ఆర్థిక ప్రణాళిక విధాన రూపకల్పనలో గణాంకాలు పాత్ర ముఖ్యమైందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గణాంక దర్శిని పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజువారి జీవితంలో గణాంకాల వాడకం విధానాలను రూపొందించడంలో గణాంకాలు దోహద పడతాయన్నారు. జిల్లా గణాంక దర్శినిలో జనాభా వాతావరణం ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం విద్య రవాణా, నీటి వనరులు, పంటలు కమ్యూనికేషన్ బ్యాంకింగ్ ఫైనాన్స్, లోకల్‌బాడీ ఇండస్ట్రీస్ సోషల్ సెక్యూరిటీకి సంబంధించిన అంశాలు వివరంగా ఉన్నాయనిన్నారు. గణాంక దర్శినిలో అన్ని శాఖల జిల్లా గణాంక వివరాలు పొందుపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ముఖ్య ప్రణాళిక అధికారి గోవిందా రాజన్, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీఈఓ వాసంతి, ఆర్డీఓ కృష్ణవేణి, గణాంక అధికారి ఉషారాణి, ఉప గణాంక అధికారి ప్రభాకర్ తదితరులున్నారు.

## ప్రధాని మోడీతో కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్ భేటీ

ఢిల్లీలో ప్రధాని మోడీని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే. శివకుమార్ కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధానితో చర్చించారు. అనంతరం శివకుమార్ మీడియాతో మాట్లాడారు. కర్ణాటకకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు ప్రకటించకపోవడంతో బుధవారం ప్రధాని నరేంద్ర మోడీని కలిసినట్లు తెలిపారు. బెంగళూరు నగరంలో చేపట్టబోయే కొత్త ప్రాజెక్టులకు గ్రాంట్లు అందించాలని ప్రధానిని కోరినట్లు పేర్కొన్నారు. నీటిపారుదల, నీటి రంగాలకు నిధులు కేటాయించలేదన్నారు. అయితే బెంగళూరు ప్రాజెక్టులకు మద్దతు ఇస్తామని ప్రధాని హామీ ఇచ్చారని చెప్పారు. దేశంలో అత్యధిక పన్ను చెల్లింపుదారులలో కర్ణాటక రెండవ స్థానంలో ఉందని.. పన్నుల చెల్లింపులకు బెంగళూరు అత్యధికంగా సహకరిస్తుందని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర తరహాలో కర్ణాటక ప్రయోజనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని మోడీని కోరినట్లు చెప్పారు. సిగ్నల్ రహిత కారిడార్లు, ఫ్లైఓవర్లు కావాలని అడిగినట్లు పేర్కొన్నారు. వాటిని పరిగణలోకి తీసుకుంటానని ప్రధాని హామీ ఇచ్చారని శివకుమార్ తెలిపారు. కర్నాటకకు గతేడాది కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన రూ.5,300 కోట్ల మంజూరు అంశాన్ని కేంద్ర కేబినెట్ సమావేశంలో చర్చిస్తామని ప్రధాని హామీ ఇచ్చారని శివకుమార్ పేర్కొన్నారు.

# సెర్ప్ ఉద్యోగుల బదిలీలు చేపట్టండి!




గత పదేళ్ల నుంచి గ్రామీణాభివృద్ధి సంస్థ - (ఐకెపి)లో పనిచేస్తున్న ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో స్థానిక ప్రజలతో, అధికారులతో ఎక్కువగా సత్సంబంధాలు ఏర్పడ్డాయి. దశాబ్దం తర్వాత తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు రాకుండా ఉండాలంటే ఉద్యోగుల సాధారణ బదిలీలకు సంబంధించి, 40 శాతానికి మించి ఉద్యోగులను బదిలీలు చేయొద్దనే నిబంధన నుంచి సెర్ప్ ఉద్యోగస్తులకు తప్పనిసరిగా మినహాయింపు ఇచ్చి సర్వీసుతో సంబంధం లేకుండా ఈ సంస్థలో పని చేస్తున్న అన్ని స్థాయిల ఉద్యోగస్తులకు పూర్తి స్థాయిలో బదిలీలు చేపట్టాలి. లేకపోతే అధికార పార్టీ స్థానిక ఎన్నికల్లో నష్టపోయే ప్రమాదముందని జనాభిప్రాయం. దాదాపు ఆరేళ్ల తరువాత తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో ఏళ్లుగా ఒకేచోట పనిచేస్తున్న ఉద్యోగుల్లో స్థానచలనం కోసం హడావుడి కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల సాధారణ బదిలీలకు అవకాశం కల్పిస్తూ ఈ నెల 3న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ నెల 5వ తేదీ నుంచి బదిలీల ప్రక్రియను ప్రభుత్వ శాఖలు మొదలు పెట్టాయి.

### బదిలీ ప్రక్రియ గందరగోళంగా మారడంతో..

ఇందులో భాగంగా జూలై 5 నుంచి 8వ తేదీ వరకు ఉద్యోగ సంఘాలతో చర్చించి ఖాళీలు, ఖచ్చితంగా బదిలీ చేయాల్సిన ఉద్యోగుల వివరాలను వెల్లడించి 9 నుంచి 12వ తేదీ వరకు ఉద్యోగుల నుంచి ఆప్షన్లు స్వీకరించి, జూలై 13 నుంచి 18వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీ దరఖాస్తులను పరిశీలించి 19 , 20 తేదీల్లో ఉద్యోగుల బదిలీల ఉత్తర్వులు జారీ చేస్తామని, 21 నుంచి ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం మళ్లీ అమల్లోకి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తొలుత చెప్పింది. కానీ పలు శాఖల్లో బదిలీల ప్రక్రియ గందరగోళంగా మారిందని, గైడ్ లైన్స్‌కు అనుగుణంగా ప్రక్రియ జరగడం లేదంటూ వివిధ విభాగాల ఉద్యోగులు ఆందోళనకు దిగారని మరికొందరు ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు అక్రమంగా బదిలీల నుంచి తప్పించుకుంటున్నట్లు తెలిసింది. దీంతో ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రి యను ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్‌గా ఉంటున్న రామకృష్ణ రావు ఉత్తర్వులు జారీ చేసినట్టు వివిధ దినపత్రికలలో ప్రచురితమైన విషయం విదితమే. అందులో భాగంగానే కొన్ని శాఖల్లో బదిలీలు వాయిదా పడ్డాయి. మళ్లీ ఆగస్టు 1వ తేదీ నుంచి ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం అమల్లోకి వస్తుందని సవరించారు.

### స్థానిక ఎన్నికలకు కసరత్తు

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సాధారణ బదిలీలకు సంబంధించి ఉత్తర్వులు జారీచేస్తూ గరిష్టంగా 40 శాతానికి మించి బదిలీలు చేయొద్దని ప్రత్యేక నిబంధనలు విధించడమే కాకుండా ఒకేచోట రెండేళ్ల సర్వీస్ పూర్తిచేసుకున్న ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. మరోవైపు ఒకేచోట నాలుగేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగి తప్పనిసరి బదిలీల జాబితాలోకి చేరుతారని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సీరియస్‌గా దృష్టిపెట్టడంతో పాటు వీలై నంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు పంచాయతీ రాజ్ శాఖ ఉన్నత అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో వరుసగా రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీని కాదని ప్రజలు అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టినప్పటికీ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సెర్ప్ ఉద్యోగుల రూపంలో కాంగ్రెస్ పార్టీకి ప్రతికూల ఫలితాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే విషయాన్ని చెప్పక తప్పదు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ వివిధ పథకాలను ప్రకటించి వాటి అమలు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులకే అప్పజెప్తున్న విషయం తెలిసిందే. కానీ గత పదేళ్లుగా బదిలీలు లేని సెర్ప్ ఉద్యోగులు అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పక్షం వహించడమే కాకుండా, ఈ సంస్థలోని ఉద్యోగుల నిర్ణయాలు బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా తీసుకునే అవకాశాలు ఉన్నందున ఇది రాజకీయంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి నష్టం కలగవచ్చు.

### సెర్ప్ ఉద్యోగులే కీలకం!

సెర్ప్ ఉద్యోగస్తులు అనునిత్యం క్షేత్రస్థాయిలో మహిళా సంఘాలను సమన్వయం చేస్తూ క్షేత్రస్థాయిలో తెలంగాణ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడంలో వారు అత్యంత కీలకంగా వ్యవహరించారని భావించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సెర్ప్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ నాడు హామీ ఇచ్చింది. అందుకు అనుగుణంగానే కొంత ఆలస్యం అయినప్పటికీ 2023 ఏప్రిల్‌లో సెర్ప్‌లో పని చేస్తున్న ఎం.ఎస్.సి.సి, సీసీ, ఏపీఎం, డీపీఎం, ఏపీడి స్థాయి ఉద్యోగులకి పే స్కేల్‌నీ ప్రకటించారు. దీంతో ఏళ్ల తరబడి చాలి చాలని జీతాలతో పనిచేస్తున్న తమను గుర్తించారని సెర్ప్ ఉద్యోగస్తులంతా బీఆర్ఎస్ పార్టీపై సానుభూతితో ఉన్నారని తెలుస్తోంది. అందులో భాగంగానే పార్లమెంట్ ఎన్నికల వేళ మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట రామిరెడ్డి తో సెర్ప్ ఉద్యోగులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారం మేరకు కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు ఆందో ళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఈసీ, పోలీసు అధికారులు సీసీ కెమెరాలు పరిశీలించి 38 మంది సెర్ప్ ఉద్యోగులను సస్పెండ్ చేసిన ఘటన అందుకు నిదర్శనంగా చెప్పక తప్పదు.

### పూర్తి స్థాయి బదిలీలు చేయాలి!

పదేళ్ల పాటు ప్రధాన ప్రతిపక్షంలో ఉండి దశాబ్ది తర్వాత తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు రాకుండా ఉండాలంటే ఉద్యోగుల సాధారణ బదిలీలకు సంబంధించి 40 శాతానికి మించి ఉద్యోగులను బదిలీలు చేయొద్దనే నిబంధన నుంచి సెర్ప్ ఉద్యోగస్తులకు తప్పనిసరిగా మినహాయింపు ఇచ్చి సర్వీసుతో సంబంధం లేకుండా ఈ సంస్థలో పనిచేస్తున్న అన్ని స్థాయిల ఉద్యోగస్తులందరికి పూర్తిస్థాయిలో బదిలీలు చేపట్టాలి. లేకపోతే అధికార పార్టీ స్థానిక ఎన్నికల్లో నష్టపోయే ప్రమాదముందని గ్రహించాలి.

# పేరులోనే 'సంక్షేమం'!

'కాంగ్రెస్ వస్తుంది.. మార్పు తెస్తుంది' అంటూ ఎన్నికలప్పుడు గొప్పగా ప్రచారం చేశారు. తమది నూటికి నూరు శాతం సంక్షేమ ప్రభుత్వమని ఢంకా బజాయించి మరీ చెప్పుకున్నారు. అధికారంలోకి వచ్చారు. కానీ సంక్షేమ హాస్టళ్ల దుస్థితిలో మాత్రం ఎలాంటి మార్పూ తేలేదు. పేరుకే అవి సంక్షేమ హాస్టళ్లు. లోపలంతా క్షామమే. గత పది రోజులుగా కులవివక్ష పోరాట సంఘం (కేవీపీఎస్) చేపట్టిన హాస్టళ్ల అధ్యయన యాత్రలో బయటపడిన పచ్చినిజం ఇది. రాష్ట్రంలో పాఠశాలలు పునఃప్రారంభించి నెలన్నర పూర్తయింది. హాస్టళ్లలో ఈ విద్యాసంవత్సరానికి గాను ప్రవేశాలు కూడా పూర్తయ్యాయి. కానీ హాస్టళ్లు మాత్రం వసతుల లేమీ, అపరిశుభ్రత ఇతర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. నిరుపేద విద్యార్థులకు ఆశ్రయం కల్పించి వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడం సంక్షేమ వసతి గృహాల ప్రధాన ఉద్దేశం. కానీ నేడు వసతి గృహాలన్నీ మురుగుకూపాలను తలపిస్తున్నాయి. పర్యవేక్షించే అధికారులు పట్టించుకోక కంపు కొడుతున్నాయి. ఎక్కడచూసినా విరిగిన కిటికీలు, పగిలిన తలుపులు దర్శనమిస్తున్నాయి. ఆవరణమంతా చెత్తాచెదారం, పిచ్చిమొక్క లతో నిండిపోయాయి. ఇక శుభ్రత లేని మరుగుదొడ్లతో ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. విద్యార్థుల ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడు లేడు. దీనికితోడు నీళ్ల చారు, పురుగుల అన్నం, అర్థాకలితో చదువు, పాములు, తేళ్లు, విషపురుగులతో సహజీవనం. ఇది నేటి సంక్షేమ హాస్టళ్ల దుస్థితి. నిజానికి వేసవి సెలవుల్లో దాదాపు నెలన్నర పాటు వసతి గృహాలన్నీ మూసి ఉన్నాయి. తిరిగి తెరిచేనాటికి వాటిని చక్కదిద్దాల్సిన అధికార యంత్రాంగం ఏమాత్రం పట్టించుకోలేదు. ప్రతి ఏడాది విద్యార్థుల పాలిట ఇదే శాపంగా మారుతున్నది. మరోవైపు హాస్టళ్లలో వంట కోసం టెండర్లు పూర్తికాకపోవడం, మెస్ చార్జీలు సరిపోకపోవడంతో విద్యార్థులకు సరైన ఆహారమందని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల పరిధిలో 1750 వసతి గృహాలున్నాయి. అందులో 497 పోస్టు మెట్రిక్, 1,523 ప్రీమెట్రిక్ హాస్టళ్లు. వీటిలో సుమారు రెండున్నర లక్షల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. ఇటీవల పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో చేరికలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం వృత్తి విద్యా కోర్సులైన పాలిటెక్నిక్, ఫార్మసీ, ఇంజనీరింగ్ తదితర ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు వీటిలో అడ్మిషన్లు కొనసాగుతాయి. ఇలా వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ వసతుల లేమి మాత్రం వారి చదువు లకు ఆటంకంగా మారింది. రాష్ట్రంలో 858 సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనాల్లోనే ఉన్నాయి. వాటికి చెల్లించాల్సిన అద్దె బిల్లులు నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయి. మొత్తంగా సుమారు రూ.12 కోట్ల మేర బకాయిలున్నట్టు అధికార గణాంకాలే చెబుతున్నాయి. కొన్ని హాస్టల్ భవనాలకు ఏడాదికిపైగా బిల్లులు రావడం లేదని అధికారులు అంటున్నారు. నెలల తరబడి అద్దె చెల్లించకపోవడంతో ఖాళీ చేయాలంటూ యజమానులు ఒత్తిడి చేస్తున్నారని హాస్టళ్ల నిర్వాహకులు ఆవేదన చెందుతున్నారు. కొన్ని చోట్ల సంఖ్యకు మించి విద్యార్థులను చేర్చుకుంటున్నారు. దాంతో కనీస వసతులు లేక విద్యార్థులు నానాయాతన అనుభవిస్తున్నారు. 2016నుండి మెస్చార్జీల కోసం కేవలం రూ.1500 మాత్రమే అందిస్తున్నారు. ఆకాశాన్నంటుతున్న




ధరలకూ, ప్రభుత్వం ఇస్తున్న మెస్ చార్జీలకు ఏమాత్రం పొంతనలేదు. విద్యార్థులకు అందించాల్సిన ఆహార పదార్థాల్లో నాణ్యతా ప్రమాణాలు ఏమాత్రం ఉండటం లేదు. చాలీచాలని భోజనం, టిఫిన్తో సరిపెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అలాగే ప్రభుత్వ వైద్యాధికారులు హాస్టల్ను నెలకోసారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని తెలుసుకోవాలనే జీవో కూడా ఉంది. కానీ ఇది ఎక్కడా అమలవడం లేదు. చాలా హాస్టళ్లలో అమ్మాయిలకు రక్షణే లేదు. ఇక కాస్మోటిక్ ఛార్జీల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంతమంచిది. ఎందుకంటే ప్రభుత్వం వీటిని కేవలం మొక్కుబడిగా మాత్రమే చెల్లిస్తోంది. అమ్మాయిలకు నెలకు ఇస్తున్న రూ.75లతో కనీసం కొబ్బరి నూనె కూడా వచ్చే పరిస్థితి లేదు. అవి కూడా నాలుగు నెలలు నుండి పెండింగ్లోనే ఉన్నాయి. ఇలాంటి ఎన్నో సమస్యలతో ఈ హాస్టళ్లు సంక్షేమం కరువై సంక్షోభంతో అల్లాడుతున్నాయి. ఈ సమస్యలన్నీ పరిశీలిస్తే సర్కారు ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సమస్యలను గాలికొదిలేసిందనేది స్పష్టం. పైగా హాస్టళ్లల్లో సమస్యలు పరిష్కరించాలని పోరాడుతున్న విద్యార్థి సంఘ నాయకులను అన్యాయంగా అరెస్టు చేస్తున్నారు. దేశ భవితకు పునాదిరాళ్ళై విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించడం తగదన్నది జనవాక్కుగా ఉంది. కనుక ఇప్పటికైనా రేవంత్ సర్కారు స్పందించాలి. సంక్షేమ హాస్టళ్లల్లో సమస్యలు పరిష్కరించేందుకు పూనుకోవాలి.

# నిర్లక్ష్యం వీడాలి....




ఐఏఎస్ కావాలన్న కలను నిజం చేసుకునేందుకు దేశ రాజధానిలో శిక్షణ పొందుతున్న ముగ్గురు అభ్యర్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం. వర్షాల కారణంగా సెల్లార్‌లోని లైబ్రరీలోకి భారీగా వరద నీరు రావడంతో, వారు బలయ్యారు. ఇది ముమ్మాటికీ మానవ నిర్లక్ష్య విషాదం! ఐఏఎస్ సహా ఏ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలన్నా మహా నగరాల్లో లక్షలు ఖర్చు చేసి, కోచింగ్ తీసుకుంటేనే సాధ్యం అనే భావన అభ్యర్థుల్లోనూ, వారి తల్లిదండ్రుల్లోనూ ఉంది. దీన్ని ఆసరాగా తీసుకుని పుట్టగొడుగుల్లా లక్షల సంఖ్యలో కోచింగ్ సెంటర్లు పుట్టుకొస్తున్నాయి. ఢిల్లీలోనే వెయ్యికిపైగా సెంటర్లున్నాయి. అగ్నికీలల్లో హాహాకారాలు చేస్తూ 22 మంది విద్యార్థులు బలైన 2019 నాటి గుజరాత్ సూరత్‌లోని కోచింగ్ సెంటర్ ఘటనను గుర్తుకు తెచ్చేలా నేటి ఘటన ముగ్గురిని జలసమాధి చేసింది. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు పాలకులు మొసలి కన్నీరు కార్చడం, హడావిడి చేయడం ఆ తరువాత మరిచిపోవడం అలవాటుగా మారిపోవడమే ఈ విషాదాలకు కారణం. భారీ వర్షాలు వరదలు వస్తే ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ తదితర మహా నగరాలన్నీ రోజుల తరబడి నీట మునగడం సర్వ సాధారణ విషయంగా మారిపోయింది. ఇటువంటి పరిస్థితుల్లో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్న స్పృహ పాలకులు, అధికారుల్లో ఏ కోశానైనా ఉందా? భవనాల బేస్‌మెంట్లలో వెంటిలేషన్ ఉండదు. లోపలికి రావడం, బయటకు వెళ్లడం ఒక సవాలే. నీరు బయటకు వెళ్లే మార్గమే లేదు. వాహనాల పార్కింగ్, స్టోర్ రూమ్‌లు, విద్యుత్ పరికరాలు, జనరేటర్లు వంటి వాటికే సెల్లార్‌లు వినియోగించాలని నిబంధనలున్నాయి. ఎన్‌ఓసికి భిన్నంగా సెల్లార్‌లో రావూస్ ఐఏఎస్ అకాడమీ లైబ్రరీ ఏర్పాటు చేసింది. నెలకు రూ.5 వేలు ఫీజు చెల్లిస్తేనే లైబ్రరీలోకి అనుమతిస్తారని, బయో మెట్రిక్ డోర్ ఏర్పాటు చేశారని విద్యార్థులు చెబుతున్నారు. అది తెరుచుకోకపోవడం వల్లే తెలుగమ్మాయి తాన్యా సోనిసహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఘటన జరిగిన తరువాత ఎనిమిదిమందిని అరెస్టు చేయడం, అధికారులపై చర్య తీసుకోవడం, బుల్డోజర్లతో కొన్ని ఆక్రమణలను తొలగించడం, రావూస్ అకాడమీ సహా 13 కోచింగ్ సెంటర్ల బేస్‌మెంట్ల మూత, సెల్లార్‌లలో నిర్మాణాలకు సీల్ వేయడం చకచకా జరిగిపోయాయి. ఘటనకు ముందే ఇలాంటి ప్రమాదానికి అవకాశముందంటూ ఎందరో ఫిర్యాదులు చేసినా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసిడి) మొద్దు నిద్రపోయింది. గత వారమే ఓ ఐఏఎస్ అభ్యర్థి విద్యుత్‌షాక్‌తో మరణించినా చలనం లేదు. 'ఎన్‌ఓసి లేకుండా బేస్‌మెంట్‌లో తరగతి గది నడుపుతున్నారు సరైన వెంటిలేషన్ కూడా లేదు. పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. విద్యార్థుల ప్రాణాలను పణంగా పెడుతున్నారు.' అంటూ ప్రమాదానికి గురైన సంస్థ విద్యార్థి ఒకరు నెల రోజుల క్రితమే ఎంసిడికి ఫిర్యాదు చేశారు. మధ్యలో రెండుసార్లు రిమైండర్లు పంపి 'సార్.. ఇది అత్యవసర సమస్య.. విద్యార్థుల ప్రాణాలకు భద్రత కల్పించండి' అంటూ మొరపెట్టుకున్నా వినేవారే కరువయ్యారు. నేటికీ ఆ ఫిర్యాదు 'ప్రాసెస్'లోనే ఉంది! కనీస సౌకర్యాలు, భద్రత, వెంటిలేషన్ కూడా లేని నరకంలో ఉన్నామంటూ లక్షలు ఫీజు కట్టిన ఓ విద్యార్థి సిజెఐకి లేఖ రాశారు. కోచింగ్ సెంటర్ల ధనాపేక్ష, అధికార యంత్రాంగం నేరపూరిత నిర్లక్ష్యానికి ఇకనైనా స్వస్తి పలకాలి. ఈ పాపం ఎవరిది? ప్రతిపక్షాలను వేధిస్తూ ఢిల్లీ సిఎంను అరెస్టు చేయించి, బిల్లు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అధికారాలన్నీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు కట్టబెట్టిన మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏ సర్కారుది కాదా? 15 ఏళ్లపాటు ఎంసిడిని ఏలి, అక్రమ కట్టడాలను అనుమతించిన బిజెపి పాలక వర్గానిది కాక ఇంకెవరిది! 67 కేంద్రాలకే ఎన్‌ఓసి ఉంటే. ఢిల్లీలో వెయ్యికిపైగా కోచింగ్ సెంటర్లు నడిపేందుకు ఎందుకు అనుమతించారు? ఢిల్లీలో నిజమైన అధికారం చెలాయిస్తున్న కేంద్ర హోం మంత్రి ఈ ఘటనపై సమాధానం చెప్పాలి. విద్య వ్యాపారీకరణ, కేంద్రీకరణకు స్వస్తి చెప్పాలి. బహుళ అంతస్తుల భవన నిర్మాణ దశ నుంచి ప్రభుత్వ వివిధ శాఖలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించి, ప్రజల భద్రతకు పూర్తి భరోసానివ్వాలి. నిర్లక్ష్యం వహించిన శాఖలను, సంబంధిత అధికారుల్ని కఠినంగా శిక్షించాలి.

## ప్రకృతి విధ్వంసాన్ని తన కళ్లతో చూసిన వ్యక్తి.. ఏం చెప్పాడంటే..



కేరళలోని వయనాడ్ ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య 204కి చేరింది. అలాగే.. 31 మంది తమిళనాడు చెందిన వారు మిస్సింగ్ కాగా.. 1592 మందిని రెస్క్యూ టీం కాపాడింది. మరోవైపు.. మట్టి కింద మానవ ఉనికిని కనుగొనే ప్రయత్నం చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అత్యంత వేగంగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. అయితే.. ఈ ప్రకృతి విధ్వంసం జరిగిన సమయంలో ఓ వ్యక్తి తన కళ్లతో చూసిన విషయాలను తెలిపాడు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతమైన చురల్‌మలలో మంగళవారం రాత్రి 1.30 గంటల సమయంలో పెద్ద శబ్దం విని స్థానిక నివాసి జయన్ నిద్రలేచినట్లు చెప్పాడు. దీంతో.. అతను ఇంటి నుండి బయటకు వచ్చి చూడగా.. ఇంటి లోపల వరద నీరు ప్రవహించడం, ప్రజలు సహాయం కోసం కేకలు వేస్తూ వారి పైకప్పుల వైపు పరుగులు తీయడం చూశాడని తెలిపాడు. మంగళవారం ఉదయం జరిగిన భయానక సంఘటనలను గుర్తు చేసుకుంటూ.. ఆ ప్రాంతంలో కరెంటు, వెలుతురు కూడా లేదని జయన్ అన్నారు. వరద నీటికి అవతలి వైపున ఉన్న ప్రజలు సహాయం కోసం కేకలు వేయడం తాను చూశానని.. కాని బురద, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అన్ని ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఎవరూ వారిని చేరుకోలేకపోయారని అన్నాడు. కూలి పని చేసే జయన్.. అతని కుటుంబం సాధారణంగా రాత్రి 9.30 గంటలకు రాత్రి భోజనం చేసిన తర్వాత నిద్ర నుంచి కోలుకునే అవకాశం లేదు. ఆ ప్రాంతంలోని చాలా మంది అలాగే.. రాత్రి 9.30 గంటలకు నిద్ర పోయినట్లు చెప్పాడు. అయితే తర్వాత ఏం జరిగిందో వారందరికీ తెలియదని పేర్కొన్నాడు. రాత్రి 1.30 గంటలకు కొండచరియలు విరిగిపడటం సాధారణమేనని భావించి చురల్‌మలలో నివసించే అందరూ.. సహాయం కోసం కేకలు వేసి క్షేమంగా ఉంటారనే ఆశతో చాలా మంది నిద్రలోకి జారుకున్నారని జయన్ తెలిపాడు. అయితే తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో మళ్లీ పెద్ద శబ్ధం రావడంతో ఒక్క క్షణంలో అంతా అయిపోయింది. పెద్ద పెద్ద రాళ్లు.. మట్టి ముందు సహాయం కోసం ప్రజలు అరుపులు వేస్తుండటం.. ఇళ్ళన్నీ వరద నీటిలో కొట్టుకుపోవడం.. తమ ముందు బురద, నీరు, చెత్తాచెదారం ప్రవహిస్తున్నందున ఏం చేయాలో తోచలేదన్నాడు. కొద్దిసేపటికే ఆ ప్రాంతంలోని చాలా ఇళ్లు నదిలా మారాయని తెలిపాడు. చుట్టుపక్కల ఎవరూ సజీవంగా ఉన్నట్లు కనిపించలేద్నాడు. మట్టి, రాళ్లతో నిండిన నీటిలో ప్రజలతో పాటు భవనాలు కొట్టుకుపోయాయని.. ఒకప్పుడు పచ్చగా ఉండే ఆ ప్రాంతం ఒక్కసారిగా నదిలా మారి చుట్టూ మట్టిందని ఆ వ్యక్తి తెలిపాడు.

## రాహుల్ గాంధీని కులం అడిగితే తప్పేంటి.. ఆయన అదే పనిచేస్తున్నారు కదా..



లోక్‌సభలో బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని పరోక్షంగా ఉద్దేశిస్తూ చేసిన "కులం" వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని సృష్టించాయి. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా విమర్శలు చెలరేగుతున్నాయి. కాంగ్రెస్‌కి ఎస్పీ వంటి ఇండియా కూటమి పార్టీలు మద్దతుగా నిలుస్తున్నాయి. మంగళవారం సభలో ఠాకూర్ మాట్లాడుతూ.."కులం తెలియనివారు కులగణన గురించి మాట్లాడుతున్నారు" అని వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. ఈ వ్యాఖ్యలకు ప్రధాని నరేంద్రమోడీ మద్దతుగా నిలిచిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానికి వ్యతిరేకంగా సభా హక్కుల ఉల్లంఘన ఫిర్యాదు చేసింది. ఇదిలా ఉంటే, ఈ వివాదంపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బుధవారం మాట్లాడారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని కులం అడగడంలో తప్పు లేదని, అదే పని చేస్తూ ఆయన కుల ప్రాతిపదికన దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఠాకూర్ వ్యాఖ్యలపై స్పందిస్తూ కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల కులాన్ని అడగటం ద్వారా కాంగ్రెస్ దేశాన్ని విభజించే కుట్ర పన్నిందని, రాహుల్ గాంధీ కులం గురించి మాట్లాడినప్పుడు చాలా నిరసనలు వ్యక్తమవుతున్నాయని రిజిజు అన్నారు. పార్లమెంట్ కాంప్లెక్స్‌లో విలేకరులతో మాట్లాడిన కిరణ్ రిజిజు.." కాంగ్రెస్ ప్రతీ రోజు కులం గురించి మాట్లాడుతుంది, అతను (రాహుల్ గాంధీ) మీడియా ప్రతినిధులను కలిసినప్పుడు వారి కులం అడుగుతాడు, అతను సాయుధ బలగాల కులాన్ని అడుగుతాడు, భారత్ జోడో యాత్రలో అతను ప్రజల కులం అడుగుతాడు. వారు ప్రజల కులం గురించి అడగవచ్చు, కానీ అతని కులం గురించి ఎవరూ అడగొద్దు.. ఏంటి ఇది? అఖిలేష్ యాదవ్ కూడా రాహుల్ గాంధీకి మద్దతు ఇచ్చారు. వారు దేశం, పార్లమెంటు కంటే ఉన్నతమైనవారా" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచే కుట్రగా రిజిజు అభివర్ణించారు. వీధుల నుంచి పార్లమెంట్ వరకు హింసను వ్యాప్తి చేయాలని కాంగ్రెస్ చూస్తోందని మండిపడ్డారు. ప్రజలను విభజించేందుకు కాంగ్రెస్ చేసే ప్రయత్నాలను బీజేపీ ఎన్నటికీ అనుమతించబోదని స్పష్టం చేశారు. ప్రధాని ఓబీసీ వర్గానికి చెందిన వారని, అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నారని చెప్పారు. మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీలు ఓబీసీ, ఎస్సీ-ఎస్టీ రిజర్వేషనర్లు వ్యతిరేకించారని అన్నారు. 70 ఏళ్లుగా అధికారంలో ఉన్న మీరు ఎందుకు కులగణన చేయలేదని కేంద్రమంత్రి రాందాస్ అథవాలే ప్రశ్నించారు.

## కేరళ విలయంపై రాజ్యసభలో అమిత్ షా కీలక ప్రకటన



కేరళ విలయంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో స్పందించారు. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడగానికి వారం రోజుల ముందే కేరళలోని పినరయ విజయన్ ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లు అమిత్ షా స్పష్టం చేశారు. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని కేరళ ప్రభుత్వానికి జులై 23న ముందస్తు హెచ్చరికలు చేసిందని అమిత్ షా రాజ్యసభలో పేర్కొన్నారు. ముందు చర్యల్లో భాగంగా తొమ్మిది ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను కేరళకు పంపించామని.. కేరళ ప్రభుత్వం సకాలంలో ప్రజలను తరలించలేదని అమిత్ షా రాజ్యసభలో ఆరోపించారు. ప్రకృతి వైపరీత్యాల గురించి కనీసం ఏడు రోజుల ముందుగానే హెచ్చరికలు ఇవ్వగల నాలుగు దేశాల్లో భారతదేశం ఒకటి అని గుర్తుచేశారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాల రాకతో కేరళ ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటే మరణాల సంఖ్య తగ్గి ఉండేదని చెప్పారు. కేంద్రం.. కేరళ రాష్ట్రానికి అండగా ఉంటామని.. అంతేకాకుండా ప్రధాని మోడీ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నారని చెప్పారు. మంగళవారం వాయనాడ్ జిల్లాలో సంభవించిన కొండచరియలు విరిగిపడటంతో 204 మందికి పైగా మరణించారు. మరో 200 మంది గాయపడ్డారు. గల్లంతైన 180 మంది కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇంకోవైపు వాలంటీర్లు కూడా సాయం చేస్తున్నారు.

## చాలా మంది రైతులకు రుణ మాఫీ జరగలేదు



చాలా మంది రైతులకు రుణ మాఫీ జరగలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. మండలాల వారీగా, గ్రామాల వారీగా ప్రజలకి , రైతులకు సీఎం ,కాంగ్రెస్ ప్రభుత్వం వివరణ ఇవ్వాలని, ఎందుకు రుణమాఫీ కాలేదో చెప్పాలని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.ఽభవిష్యత్ లో చాలా మంది రైతులకు బ్యాంక్ లు రుణాలిచ్చే పరిస్థితి లేదని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. లక్షలాది రూపాయలతో రేవంత్ రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారు వేలాది లీటరు లతో పాలాభిషేకం చేయించుకుంటున్నారని, కౌలు రైతులకు, రైతు కూలీలకు డబ్బులు ఇస్తామని చెప్పారని ఆయన అన్నారు. రైతులకు పంట బోనస్ ఇవ్వలేదని, ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నైజం ఆ పార్టీ కి వెన్నతో పెట్టిన విద్య అని ఆయన కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ రైతులను వెన్నుపోటు పొడిచింది.. ఫలితం అనుభవించిందని, రైతులు కాంగ్రెస్ పార్టీ నీ ప్రశ్నించాలి కంటి తుడుపు చర్యగా, నామ మాత్రంగా ఈ ప్రభుత్వం రుణమాఫీ చేస్తోందన్నారు కిషన్ రెడ్డి. సోనియా గాంధీ ప్రతి ఇంటికి లెటర్ పంపించింది ఇప్పుడు 6 గ్యారంటీ ల అమలులో ఎందుకు చొరవ చూపడం లేదని, బడ్జెట్ మసి పూసి మారేడు కాయ చేసేలా ఉందన్నారు కిషన్ రెడ్డి. రైతుకు, మహిళలకు, యువతకు, బీసీ లకు వెన్నుపోటు మోసం చేసిందని, ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ ల బడ్జెట్ ను తగ్గించారన్నారు. బడ్జెట్ లో గాలి లెక్కలు, నీటి మీద రాతలు అని కిషన్ రెడ్డి విమర్శించారు.

# పత్తాలేని స్వామిత్వ పథకం!




ఈ పథకం ద్వారా గ్రామకంఠంలో (ఆబాది) ఉన్న ఇళ్లను అన్నింటినీ, వాటి చుట్టుపక్కన ఉన్న ఖాళీ స్థలాలనూ కొలిచి పక్కాగా మ్యాప్ రూపొందించి వ్యవసాయ భూములకు పట్టా పాస్ బుక్‌లు ఉన్నట్టే యజమానుల గృహాలకు కూడా పట్టాలు ఇవ్వడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. దీనివలన గ్రామకంఠంలో ఉన్న ఆస్తి తగాదాలు తొలగిపోయి యజమానులకు పూర్తి ఆస్తి హక్కులు, పట్టాలు పొందడం వలన ఆ ఆస్తి పట్టాల ద్వారా బ్యాంకులో లోన్లు కూడా సులభంగా పొందొచ్చు.

### నేటికీ నిజాం కాలం సర్వేనే..

దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ పథకం సమగ్రంగా అమలు జరుగుతుంది. తెలం గాణలో కూడా పైలట్ ప్రాజెక్టు కింద గత ప్రభుత్వ హయాంలో నామమాత్రంగా "ఇంటింటి సర్వే" పేరుతో కామారెడ్డి, ఆదిలాబాద్, జనగామ, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాలలో చేపట్టి తూతూ మంత్రంగా సర్వే చేశారు. వ్యవసాయ భూముల సమగ్ర భూ సర్వే (డిజిటల్ ల్యాండ్ సర్వే) మాదిరిగా ఈ స్వామిత్వ పథకాన్ని కూడా గత ప్రభుత్వం అటకెక్కించడంతో గ్రామకంఠం భూములలో ఇప్పటికీ అనేక భూ సమస్యలు ఉన్నాయి. నిజాం కాలంలో సర్వే చేసి గీసిన గుండమే ఇప్పటికీ గ్రామకంఠంగా ఉన్నది. కానీ ఆ పరిధి దాటి వ్యవసాయ భూములలో అనేక గృహాలు వెలిశాయి. గ్రామ పరిధి విస్తరించింది. నాలా కన్వర్షన్ చేయకుండానే వ్యవసాయ భూములలో బీడి కార్మికులకు గత ప్రభుత్వాలు గృహ నిర్మాణం కోసం ప్లాట్స్ కేటాయించారు. ధరణి పోర్టల్ పుణ్యమా ఇప్పటికీ అవి మళ్లీ అగ్రికల్చర్ భూములుగా పట్టాలు, ఆపైన రైతుబంధు కూడా వచ్చి అనేక వివాదాలకు ఆజ్యం పోశాయి. గ్రామకంఠంలో ప్రభుత్వ భూములకు ఇప్పటికీ రక్షణ లేదు ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు. ప్రజాస్వామ్య దేశం పార్లమెంటరీ వ్యవస్థలో ద్వంద్వ (కేంద్ర - రాష్ట్ర) ప్రభుత్వాలు నియంతృత్వ పోకడలకు పోకుండా ప్రజా ప్రయోజనాలు ఉన్న పథకాలు రూపొందించి అమలు చేయాలి. కానీ తెలంగాణలో గత పదేళ్ల ప్రభుత్వ పాలనలో ఆ ధోరణి కనిపించలేదు. ప్రస్తుత ప్రభుత్వం అయినా ఈ పథకాన్ని అమలు చేసి గ్రామీణ ప్రాంత ప్రజల ఆస్తులు సర్వే చేసి పకడ్బందీ ఆస్తి హక్కులు కల్పించాలి. అప్పుడే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుంది.

# కుబేరులపై టాక్స్ విధించాల్సిందే!

గత దశాబ్ద కాలంలో 1 శాతం ప్రపంచ కుబేరుల సంపద 42 ట్రిలియన్ డాలర్లు దాటిందని, ఆర్థిక అసమానతలు దినదినం రాకెట్ వలె వేగంగా పెరుగుతున్నదని స్పష్టం అవుతున్నది. అందుకే అసమానతల రుగ్మతలు తగ్గించడానికి బ్రెజిల్ దేశపు రియో డి జెనీరో పట్టణంలో జరుగనున్న జీ - 20 దేశాల ఆర్థిక మంత్రుల శిఖరాగ్ర సమావేశం నేపథ్యంలో అత్యంత సంపన్నులకు పన్నులు లేదా 'అల్ట్రా-వెల్త్ టాక్స్' విధించే దిశగా నిర్ణయాలు తీసుకోవాలని ఆక్స్‌ఫామ్ తాజా నివేదిక వివరిస్తున్నది. పలు నివేదికలు, 1 శాతం ప్రపంచ పేద వర్గాల ఆదాయంతో పోల్చితే గత పదేళ్లలో అత్యంత కుబేరుల సంపాదన 36 రెట్లు అధికంగా పెరిగిందనే ఆశ్చర్యకర అధ్యయన వివరాలను వెల్లడించాయి. అంతేకాకుండా ప్రపంచంలో అల్ట్రా - రిచ్ వర్గాల పన్నులు అత్యంత తక్కువగా ఉన్నాయని, సంపన్నుల సంపాదన అనేక రెట్లు పెరుగుతూ, సామాన్యుల సంపాదన పాతాళంలోకి దిగజారుతున్నట్లు పేర్కొన్నాయి. రోజు రోజుకు అసమానతలు అపారంగా పెరగడంతో పేదలు నిరుపేదలుగా మారుతున్నట్టు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

### ఆర్థిక అసమానతలు రూపుమాపడానికి..

గత దశాబ్దంలో 1 శాతం అల్ట్రా-రిచ్ వర్గ కుబేరుల ఒక్కొక్కరి సంపాదన 4,00,000 డాలర్ల మేర పెరుగుదల నమోదు కాగా, అదే సమయంలో పేదల సంపద 335 డాలర్లు మాత్రమే పెరిగినట్లు తెలుస్తున్నది. అందుకే 2024 నవంబర్ 18 - 19 తేదీల్లో నిర్వహించే జీ-20 దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్స్ సమావేశ ఎజెండాలో ఈ ప్రధాన అంశాన్ని తీసుకొని



చర్చించి 'అల్ట్రా-వెల్త్ ట్యాక్స్' విధించే విధంగా కఠిన నిర్ణయం తీసుకోవాలని దక్షిణ ఆఫ్రికా, ఫ్రాన్స్, స్పెయిన్ దేశాలతో పాటు ఆక్స్‌ఫామ్ సంస్థ కూడా కోరుకుంటున్నది. ప్రపంచంలో అసమానతలు అసాధారణ స్థాయిలో పెరుగుతున్నట్లు, ఆర్థిక అసమానతల చట్రంలో నలుగుతున్న నిరుపేదలతో పాటు భూగోళ విపత్తులను కూడా తగ్గించడానికి ప్రభుత్వాలు విఫలం అవుతున్నట్లు పలు గణాంకాలు వివరిస్తున్నాయి. ఒక శాతం కుబేరుల జేబులు నిండుతూ పేదల పేగులు ఆకలితో మాడు తున్నాయని పలు నివేదికలు విచారం వ్యక్తం చేస్తున్నాయి. సూపర్ రిచ్ వర్గాలు చెల్లించే పన్నులు వారి సంపాదనలో 0 నుంచి 0.5 శాతం మాత్రమే ఉంటున్నదని, వారి వార్షిక ఆదాయం 7.1 శాతం పెరుగుదలను చూపుతున్నట్లు స్పష్టం అవుతుంది. ప్రతి ఐదుగురు ప్రపంచ అల్ట్రా-రిచ్ కుబేరుల్లో నలుగురు జీ-20 దేశాల్లోనే ఉన్నారని కూడా నివేదిక పేర్కొంటున్నది. అందుకే ఈ అసమానతల రూపుమాపడానికి ప్రభు త్వాలు జీ-20 శిఖరాగ్ర సమావేశం నిర్ణయం తీసుకోవాలని విశ్వ పౌర సమాజం ఆశిస్తున్నది.

### 2 శాతం సంపద పన్ను విధిస్తే..

అసమానతలు అబ్సీన్ లెవెల్స్‌కు చేరడంతో సూపర్ రిచ్ వ్యత్యాసాలు అసాధారణంగా పెరుగుతున్నట్లు గమనించడం విచారకరమే కాదు ఆక్షేపణీయం కూడా. 3,000 మంది ప్రపంచ సూపర్ రిచ్ కుబేరుల నుంచి కనీసం 2 శాతం సంపద పన్ను వసూల్ చేస్తే దాదాపు 250 బిలియన్ డాలర్ల ఆదాయం ప్రభుత్వాలకు వస్తుందని, ఈ ఆదాయాన్ని పేదరిక నిర్మూలనకు కేటాయిస్తే ఆర్థిక అసమానతలు కొంతవరకు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. ప్రపంచ సూపర్-రిచ్ వర్గాల నుంచి తప్పక 8 శాతం వరకు సంపద పన్నులు వసూలు చేసే విధంగా జీ-20 దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్స్ శిఖరాగ్ర సమావేశం ఏకాభిప్రాయంతో తీర్మానం చేసి, అసమానతలు, వాతావరణ విపత్తుల తగ్గింపుకు మరో సరైన మార్గాన్ని సుగమం చేయాలని నిపుణులు ఆశించడం సముచితంగా, ఆచరణ సాధ్యంగా ఉన్నది.

# సీఐల పదోన్నతులు ఎప్పుడు

కర్తవ్య నిర్వహణలో తమ ప్రాణాలకు ముప్పు ఉన్నప్పటికీ విధి నిర్వహణే ఊపిరిగా, సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా ముందుకు సాగుతున్న పోలీసు శాఖలో 2012 బ్యాచ్ ఎస్‌ఐలు ఎదుర్కొంటున్న పదోన్నతుల సమస్య సాఫీగా సాగుతున్న కొలువుల జీవితాలను అతలాకుతలం చేస్తోంది. వారు పుష్కరకాలంగా ఎస్‌ఐలుగానే పనిచేస్తున్నా.. సీఐ పదోన్నతుల కోసం కళ్లకు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న తమపై కరుణ చూపాలంటూ పాలకుల చుట్టూ చేస్తున్న ప్రదక్షిణలకు తగిన ఫలితం దక్కుతుందా లేదా..? అనే ఊగిసలాట కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. పోలీస్ ఆ పేరు వింటేనే ఓ ధైర్యం..ఒక నమ్మకం. అటువంటి పోలీసుల విధి నిర్వహణ అత్యంత శ్రమతో కూడుకున్నది. పోలీసు ఉద్యోగమంటే..ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు పరిమితమైనది కాదు. ఎండా.. వాన పగలూ.. రాత్రి అనే తేడా లేకుండా విధి నిర్వహణ చేయాల్సిన పరిస్థితి. సంపన్నుడు మొదలు.. సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికి సాయం కోరేది ఒక్క పోలీసులను మాత్రమే. సమాజంలో శాంతిభద్రతలను భగ్నం చేసే అసాంఘిక శక్తులతో ఢీకొట్టడమంటే చిన్న విషయమేమీ కాదు. హింస..రక్తపాతాలతో ప్రజల్ని భయాందోళనలకు గురిచేసే సంఘ విద్రోహశక్తులను ఎదుర్కోవడమంటే ఆషామాషీ వ్యవహారం కాదు. కర్తవ్య నిర్వహణలో తమ ప్రాణాలకు ముప్పు ఉన్నప్పటికీ విధి నిర్వహణే ఊపిరిగా, ముందుకు సాగుతున్న పోలీసు శాఖలో 2012 బ్యాచ్ ఎస్‌ఐలను పదోన్నతుల సమస్య వేధిస్తోంది. పుష్కర కాలంగా ఎస్‌ఐలు గానే పనిచేస్తున్నా..సీఐ పదోన్నతుల కోసం వీరు పడిగాపులు కాస్తున్నారు.

### జూనియర్లకు సెల్యూట్ కొడుతూ...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5వ జోన్ పరిధిలో రిక్రూట్ అయిన 2012 బ్యాచ్ ఎస్‌ఐల పదోన్నతుల వ్యవహారం ఇప్పుడు తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతోంది. ఏళ్ల




తరబడి సీనియార్టీ ప్రకారం తమకు దక్కాల్సిన ప్రమోషన్లు ఇవ్వకపోవడంతో మానసికంగా...శారీరకంగా కుంగిపోతున్నామని పోలీసు అధికారులు ఆవేదన చెందుతున్నారు. వాస్తవానికి ఆరేళ్ల సర్వీస్ పూర్తి చేసిన ఎస్సైలు సీఐ ప్రమోషన్లకు అర్హులవుతారని చెబుతున్న నిబంధనలు తెలంగాణాలో అమలు కాకపోవడంతో తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొంటున్నారు. ఇందుకు తెలంగాణా ఏర్పాటు జరిగిన తర్వాత పాలకులు తీసుకొచ్చిన కొత్త జోనల్ సిస్టం ప్రధాన కారణంగా చెబుతున్నారు. ఈ కారణంగానే ప్రమోషన్లు రాక వారు ఎస్‌ఐలు గానే మిగిలిపోతున్నామని... ఇతర జోన్లలోని తమ జూనియర్లు మాత్రం సులభంగా సీఐ ప్రమోషన్లు పొందుతున్నారని వారికి సెల్యూట్ కొట్టాల్సిన పరిస్థితుల్లో తాము ఉంటూ ఎటూ పాలుపోని స్థితిలో విధులు నిర్వహించాల్సి రావడం కుంగుబాటుకు గురిచేస్తోందని.. కుటుంబాల్లో కూడా అశాంతిని కలుగజేస్తోందని అంటున్నారు.

### కొత్త జోన్ల ఏర్పాటుతో..

జోనల్ సిస్టం మార్పు వల్ల పాత ఆరో జోన్ పరిధిలో రిక్రూట్ అయిన అనేక మంది ఎస్‌ఐలు 317 జీఓ కారణంగా ప్రస్తుత మల్టీ జోన్ -1 పరిధిలోకి వచ్చారు. దీంతో పాత ఐదో జోన్‌లో రిక్రూట్ అయిన ఎస్‌ఐలు ప్రమోషన్ లిస్టులో వెనకపడిపోయారు. అంతేకాకుండా ఒకే బ్యాచ్‌కు చెందిన కొందరికి పాత జోనల్ విధానం ప్రకారం, మరికొందరికి కొత్త జోనల్ విధానం ప్రకారం ప్రమోషన్లు రావడంతో ముందుగా ప్రమోషన్లు రావాల్సిన వారు వెనుకబడిపోయారు. దీనికి తోడు దాదాపు ఐదేళ్ల సర్వీసు కూడా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలా ఆలస్యమైనందున మల్టీ జోన్ ప్రకారం ప్రమోషన్లు ఇస్తే తాము మరింత నష్టపోతామని 2012 బ్యాచ్ ఎస్‌ఐలు చెబుతున్నారు. అందుకే తమకు పాత జోన్ల ప్రకారమే ప్రమోషన్లు ఇస్తేనే న్యాయం జరుగుతుందని అంటున్నారు. 2018లో ప్రెసిడెన్షియల్ రూల్స్ ప్రకారం స్థానికత అధారంగా ఉద్యోగ నియామకాలకు ఉత్తర్వులు వెలువడ్డాయి తప్ప సర్వీస్ సీనియారిటీ, ప్రమోషన్ల విషయాన్ని అందులో ప్రస్తావించలేదని గుర్తు చేస్తున్నారు.

### పాత జోన్ల ప్రకారమే ప్రమోషన్లు

కొత్త జోనల్ సిస్టం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా 2021, 2022 సంవత్సరాల్లో 2009, 2012 బ్యాచ్‌లకు చెందిన 45 మంది ఎస్‌ఐలకు పాత జోన్ల ప్రకారమే సీఐలుగా ప్రమోషన్లు ఇచ్చారు. వాస్తవానికి ప్రతీ సంవత్సరం డీపీసీని ఏర్పాటు చేసి ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టాల్సి ఉండగా... గత మూడేళ్లుగా దానిని పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం సీఐలుగా ప్రమోషన్లు పొందిన వారెవరూ ఇప్పట్లో రిటైర్‌మెంట్ అయ్యే పరిస్థితులు ఉండవు కాబట్టి మధ్యేమార్గంగా ప్రస్తుతం వరంగల్ జోన్ పరిధిలో క్రైమ్ ఎక్కువగా నమోదవుతున్న పోలీస్ స్టేషన్లను సీఐ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా ఉండే విధంగా అప్ గ్రేడ్ చేస్తే తమ ప్రమోషన్ల ప్రక్రియ సులువుగా మారుతుందని చెబుతున్నారు. కొత్త సర్కిల్స్ ఏర్పాటుపై పలు జిల్లాల యూనిట్ అఫీసర్లు ప్రతిపాదనలు కూడా ప్రభుత్వానికి సమర్పించారని తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే పోలీసు శాఖలో ఉన్నతాధికారులు మొదలు వివిధ జిల్లాల్లో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రాలు అందించామని పుష్కర కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ పదోన్నతుల విషయంలో సానుకూలంగా స్పందించి వెంటనే ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టాలని 2012 బ్యాచ్ ఎస్‌ఐలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# వెనిజులా ఎన్నికల్లో ఫాసిస్టులకు శృంగభంగం



జులై 28న జరిగిన వెనిజులా ఎన్నికల్లో అమెరికా మద్దతు ఉన్న మితవాద, ఫాసిస్టు శక్తులు చావుదెబ్బ తిన్నాయి. సోషలిస్టు పార్టీ నేత నికోలస్ మదురో మూడవసారి ఎన్నికయ్యాడు. ఆరు సంవత్సరాలు (2031 వరకు) పదవిలో ఉంటాడు. ఈ ఎన్నికల్లో మదురోను ఓడించేందుకు అమెరికా నాయకత్వంలోని వామపక్ష వ్యతిరేక శక్తులన్నీ తీవ్రంగా ప్రయత్నించాయి. ఎన్నికల ఫలితాల తరువాత కూడా అక్రమాలు జరిగాయని, గుర్తించబోమని నానా యాగీ చేస్తున్నాయి. మరోవైపు దేశమంతటా నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చాయి. మదురోకు మద్దతుగా కూడా అనేక చోట్ల జనం వీధుల్లోకి వస్తున్నట్లు వార్తలు. ఎన్నికల కమిషన్ ప్రకటించిన వివరాల మేరకు మదురోకు 53.67 శాతం ఓట్లు రాగా ప్రత్యర్థి ఎడ్మండ్ గొంజాలెజ్‌కు 46.33 శాతం వచ్చాయి. ఎన్నికల ఫలితాలు వెల్లడి కాగానే 'నేను నికోలస్ మదురో మోరోస్. వెనిజులా బొలివేరియన్ రిపబ్లిక్ అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికయ్యాను. మన ప్రజాస్వామ్యం, చట్టం, పౌరులను కాపాడతాను' అని మదురో ప్రకటించాడు. 2013లో చావెజ్ మరణించిన తరువాత అధికారానికి వచ్చిన నికోలస్ మదురో అనేక సవాళ్లు, కుట్రలను ఎదుర్కొంటున్నాడు. ప్రధాన రాబడి వనరైన చమురు అమ్మకాలు, రవాణాపై అనేక ఆంక్షలు, దిగ్బంధనాలతో అమెరికా, లాటిన్ అమెరికాలోని దాని మిత్ర దేశాలు, ఐరోపా యూనియన్ దేశాలూ ఇబ్బందులు పెట్టేందుకు, జనాన్ని రెచ్చగొట్టేందుకు చూస్తున్నాయి. ఎన్నికల ఫలితాలపై ప్రపంచ దేశాల స్పందన వెలువడింది. చైనా, రష్యా, క్యూబా మరి కొన్ని దేశాలు మదురోను అభినందించాయి. లాటిన్ అమెరికాలో వామపక్ష వాదులను సమర్థించే దేశాలు మదురోకు శుభాకాంక్షలు పలకగా వ్యతిరేక దేశాలు ప్రతికూలంగా స్పందించాయి. వెనిజులా కమ్యూనిస్టు పార్టీతో సహా చిలీ లోని వామపక్ష ప్రభుత్వం ఎన్నికలు సక్రమంగా జరిగినట్లు, వివరాలను వెల్లడించాలని ప్రకటించటం గమనించాల్సిన అంశం. సకాలంలో ఫలితాలతో పాటు పోలింగ్ కేంద్రాల వారీగా ఓటింగ్ వివరాలను వెంటనే ప్రకటించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కోరినట్లు ప్రతినిధి ప్రకటించాడు. మదురోను వ్యతిరేకించే దేశాలు రంగంలోకి దిగాయి. అమెరికా దేశాల సంస్థ (ఓఏఎస్) అత్యవసర సమావేశం జరిపి ఫలితాలను సమీక్షించాలని కోరుతున్నాయి. వాస్తవాలు తేలేవరకు వెనిజులాతో దౌత్య సంబంధాలను స్తంభింపచేస్తున్నట్లు పనామా ప్రకటించింది. పూర్తి సమీక్ష జరిపే వరకు కారకాస్‌లో ఉన్న తమ దౌత్య సిబ్బందిని వెనక్కు పిలిపిస్తున్నట్లు పేర్కొన్నది. ఫలితాలను అంగీకరించని, వ్యతిరేకించిన పనామా, పెరూ, అర్జెంటీనా, చిలీతో సహా ఏడు దేశాల నుంచి తాను కూడా దౌత్య సిబ్బందిని ఉపసంహరిస్తున్నట్లు మదురో ప్రకటించాడు. ఎన్నికల పరిశీలకులను పంపిన కార్టర్ సెంటర్ కూడా పోలింగ్ కేంద్రాలవారీ ఫలితాలను ప్రకటించాలని కోరింది. ఈ సారి ఎలాగైనా మదురో, వామపక్ష శక్తులను దెబ్బ తీస్తామని కలలుగన్న తిరోగామి శక్తులు ఆశాభంగం చెందినట్లు స్పందనలు వెల్లడించాయి. ఫలితాలను ఆలస్యం చేసేందుకు, లెక్కింపు ప్రక్రియను దెబ్బ తీసేందుకు జరిగిన ప్రయత్నాలపై దర్యాప్తు జరుపుతున్నట్లు అటార్నీ జనరల్ తారెక్ సాబ్ ప్రకటించాడు. తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకొంటున్న లిమా విదేశీ శక్తుల బృందాన్ని ఖండిస్తున్నట్లు విదేశాంగ మంత్రి యవన్ గిల్ ప్రకటించాడు. తొత్తు ప్రభుత్వాన్ని రుద్దేందుకు ఇప్పుడే కాదు, 2019లో కూడా ప్రయత్నించారని అన్నాడు. వెనిజులా చట్టం ప్రకారం స్వతంత్ర పరిశీలకులు ప్రతి పోలింగ్ కేంద్రంలో లెక్కింపు జరిగిన ఫలితాలను సరి చూసేందుకు, రాతపూర్వంగా ఫలితాలను పొందేందుకు అవకాశం ఉంది. ఫలితాలు వెలువడి మదురో గెలిచినట్లు ప్రకటించిన తరువాత అంతర్జాతీయ పరిశీలకుల తనిఖీకి అనుమతించాలని ప్రతిపక్షాలు కొత్త పల్లవి అందుకున్నాయి. గత పాతిక సంవత్సరాలుగా వెనిజులాలో వామపక్ష ఉద్యమం, ప్రభుత్వాలను కూల్చివేసేందుకు దేశంలోని తిరోగామి శక్తులు, వాటికి మద్దతు ఇస్తున్న అమెరికా చేయని కుట్ర లేదు. ఫాసిస్టు శక్తులు ఎప్పటికప్పుడు ఊసరవెల్లి మాదిరి రూపాన్ని మార్చుకొని ముందుకు వస్తున్నాయి. జనంలో వాటికి ఆదరణ లేకపోవటంతో జాతీయవాదంతో ఆకర్షించాలని చూస్తున్నాయి. అమెరికా తొత్తులుగా పని చేస్తున్నాయి. ఎన్ని కుట్రలు చేసినా, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు కలిగించినా అధికారానికి వచ్చిన వామపక్ష శక్తులు ఉన్నంతలో కార్మిక వర్గాన్ని కాపాడేందుకు చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాల కారణంగా వాటి ఆటలు సాగటం లేదు. చావెజ్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చూస్తే ఏ కమ్యూనిస్టు పార్టీగానీ లేదా వామపక్ష పార్టీగానీ ప్రతిపక్ష మితవాద శక్తులను సమర్ధించిన దాఖలా లేదు. విమర్శనాత్మకంగా ఉంటూనే సోషలిస్టు ప్రభుత్వాలకు మద్దతు ఇచ్చాయి.